బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం
BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ శుక్రవారం 11, సెప్టెంబర్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8

## హైవే పనులు ఆలస్యంపై సిగ్గుపడుతున్నా..




## దళితుడి ఇల్లు కూల్చివేత..



- సీఎం సొంత జిల్లాలో అరాచకం

గద్వాల అర్బన్, సెప్టెంబర్ 10 : బీసీ సామాజిక వర్గానికి చెందిన యువతిని, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన యువకుడు ప్రేమించి పెండ్లి చేసుకోవడంతో అమ్మాయి బంధువులు యువకుడి ఇంటిని కూల్చివేసిన ఘటన సీఎం సొంత జిల్లా జోగుళాంబ గద్వాలలో చోటు చేసుకున్నది. గద్వాల మండలం రేపల్లెకు చెందిన యువతి హైదరాబాద్‌లో డిగ్రీ చదువుతున్నది. యువతి ఇంటి సమీపం లో ఉండే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన యువకుడు నగరంలోనే ఉంటూ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.కొంతకాలంగా ప్రేమించు కుంటున్న వీరు బుధవారం హైదరాబాద్‌లో వివాహం చేసుకు న్నారు.తమకు రక్షణ కావాలని పోలీసులను ఆశ్రయించినట్లు సమా చారం. హైదరాబాద్ పోలీసులు.. అమ్మాయి తల్లిదండ్రులను పిలి పించి మాట్లాడగా వారి వెంట అమ్మాయి వెళ్లడానికి ఇష్టపడనట్టు తెలిసింది. ఇది జీర్ణించుకోలేని అమ్మా యి బంధువులు కోపంతో రేపల్లెలో అబ్బాయి ఇంటిని జేసీబీ సాయంతో కూల్చివేశారు. గద్వాల సీఐశ్రీనివాసులు, రూరల్,పట్టణ ఎస్సైలు శ్రీకాంత్, కల్యాణ్ కుమార్ సిబ్బందితో గ్రామానికి చేరుకోగా ఈ ఘటనకు పాల్పడిన వారు, యువకుడి తల్లిదండ్రులు ఊరు విడిచి వెళ్లినట్టు తెలిసింది.

## ఢిల్లీ చేరుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..




# డాలర్ ఆధిపత్యానికి 'బ్రిక్స్' బ్రేకులు!



- డీ-డాలరైజేషన్ వైపు అడుగులు?
- రేపటి నుంచి ఢిల్లీలో బ్రిక్స్ సదస్సుల హాజరు కానున్న పుతిన్, జిన్‌పింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10: అమెరికన్ డాలర్‌ను వదిలివేయాలని బ్రిక్స్ యోచిస్తున్నదా? డాలర్‌కు ప్రత్యామ్నాయాన్ని ఈ కూటమి కనుగొనగలదా? ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న శిఖరాగ్ర సదస్సు కోసం బ్రిక్స్ నాయకులు ఈ వారాంతంలో ఢిల్లీలో సమావేశమ వుతున్న తరుణంలో ఈ కీలక ప్రశ్నలు ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. 2025 బ్రిక్స్ ప్రకటన అమెరికా డాలర్‌ను నేరుగా ప్రస్తావించకుండా దానికి బదులుగా స్థానిక కరెన్సీలలో ఆమోదయోగ్యమైన ఆర్థిక సహాయ యంత్రాంగాల కోసం మిగతా 3లో..

# అనుముల బ్రదర్స్ భూ దోపిడీ..

- ఫ్యూచర్‌సిటీ పేరుతో సీఎం సోదరుల భూ దందా
- ఆ అంశాన్ని ప్రశ్నిస్తామనే మమ్మల్ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 10: ఫ్యూచర్‌సిటీ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు సాగిస్తున్న అక్రమ భూదందాపై జిల్లాలో సదస్సులు నిర్వహించి ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రావిరాలలో ఫ్యాబ్‌సిటీ పక్కన ఫ్యూచర్‌సిటీలో సీఎం సోదరుడు కొండల్‌రెడ్డికి అక్రమంగా కేటాయించిన భూమిని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి గురువారం పరిశీలించి మాట్లాడారు. ముఖ్యమంత్రి, ఆయన సోదరులు కలిసి సాగిస్తున్న అక్రమాలు, భూదందాపై ప్రశ్నిస్తామనే భయంతోనే మమ్మల్ని శాసనసభ సమావేశాల నుంచి సస్పెండ్ చేశారని కేటీఆర్ అన్నారు. సీఎం సోదరుడు కొండల్‌రెడ్డికి చెందిన టెస్సెరాక్ట్ కంపెనీకి తుక్కుగూడ వద్ద సుమారు రూ. 200 కోట్ల విలువ చేసే ఐదెకరాల భూమిని రూ.7 కోట్లకే ధారాదత్తం చేశారన్నారు. పరిశ్రమల పేరుతో సేకరిస్తున్న భూములనూ కొల్లగొట్టేందుకు అడ్రస్ లేని కంపెనీలను సృష్టిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యేలు లక్ష్మి, వివేకానంద్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు తాత మధు, నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ యువ నేతలు పాల్గొన్నారు.

# విద్యుత్తు కోతలతో అన్నదాతకు గుండెకోత

### మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు



హైదరాబాద్, సెప్టెంబర్ 10: రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న కరువు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చింది కాదని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యం వల్ల వచ్చిన కరువని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. కండ్ల ముందు నీళ్లు పారుతున్నా పొలాలకు పారివ్వలేని దద్దమ్మ పాలన రాష్ట్రంలో సాగుతున్నదని ధ్వజమెత్తారు. పంటలను కాపాడలేని పాలన కొనసాగు తున్నదని దుయ్యబట్టారు. నీటి వినియోగం, విద్యుత్తు ఉత్పత్తి, సరఫరా విషయంలో మంచి సూచనలు, సలహాలు ఇవ్వాలనుకున్నామని, కానీ, అసెంబ్లీ నుంచి తమను అకారణంగా సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.నీళ్లు లిఫ్టుచేయడం చేతకాని సర్కార్.. తమను మా త్రం మార్షల్స్‌తో లిఫ్టుచేసి బయటకు పంపిందని విమర్శించారు. తెలంగాణభవన్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో కృష్ణా జలాల వినియోగం, పాలమూరు ప్రాజెక్టులు, విద్యుత్తు ఉత్పత్తి, మిగతా 3లో..

# బ్రదర్స్ కోసమే రేవంత్ ఫ్యూచర్ సిటీ..



- అక్రమాలపై నిలదీస్తామనే సస్పెన్షన్
- అనుముల సోదరులకు అప్పనంగా దోచిపెడ్తున్న సర్కార్

వివరాలు 3లో..

# ప్రజల్లో వ్యతిరేకత లేదు..



హైదరాబాద్, సెప్టెంబర్ 10: ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత లేదట.. పైగా ఈ మూడు రోజుల ఘటనలతో ప్రభుత్వా నికే మంచి పేరొచ్చిందట. ఇదీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉవాచ. ప్రస్తుత పరిణామాలపై తాను చేయించిన ఫ్లాష్ సర్వేలో ప్రజలు ప్రభుత్వాని కి మద్దతుగా నిలిచినట్టు తేలిందని సెలవిచ్చారు. అసెంబ్లీలో మీటింగ్ హాల్‌లో గురువారం జరిగిన సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలిసింది. ప్రజలిచ్చిన హోదాను సరైన విధంగా ఉపయోగించుకోకపోతే భవిష్యత్‌లో రాజకీయం గా రాణించలేరని పార్టీ ఎమ్మెల్యేలకు హితబోధ చేశారు. శుక్రవారం 22ఏ నిషేధిత భూములపై అసెంబ్లీలో చర్చ పెడుదామని చెప్పారు. ఈ సందర్భంగా తప్పిదాలను ధరణిపై నెట్టేద్దామని చెప్పినట్టు సమాచారం.సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై మెజారిటీ ఎమ్మెల్యేలు అభ్యంతరం, అసహనం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఈ మూడు రోజుల పరిణామాలతో ప్రతిపక్షం కాదు.. ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో పలుచనైందని కుండబద్దలు కొట్టినట్టు చెప్పారని సమాచారం. మనం అలా చేసి ఉండాల్సి కాదని మెజారిటీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ ఘటనలను తప్పుపట్టినట్టు తెలిసింది. ముఖ్యంగా మాజీ సీఎం కేసీఆర్ నివాసంపైకి దండయాత్రను ప్రోత్సహించడం కాంగ్రెస్‌కు తీవ్ర నష్టం చేసినట్టు పలువురు ఎమ్మెల్యేలు అభిప్రాయపడినట్టు తెలిసింది. ఈ వ్యవహారం ప్రజల్లోకి వెళ్లిందని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం జరిగిందని చెప్పినట్టు తెలిసింది. తెలంగాణ తెచ్చిన ఉద్యమ నేత, పదేండ్లు సీఎంగా చేసిన వ్యక్తి ఇంటిపై దాడికి వెళ్లడం ఏందనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమయ్యాయని పలువురు ఎమ్మెల్యేలు చెప్పినట్టు తెలిసింది. ఇక బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడిని ప్రభుత్వం పూర్తిగా విస్మరించడం కూడా నష్టం చేసినట్టు తెలిసింది. ఒక అంశాన్ని ఎక్కువగా ఎత్తుకొని, అదే సమయంలో మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన ఘటనను తేలిగ్గా తీసుకోవడం మహిళా సమాజంలో వ్యతిరేకత పెంచాయని అభిప్రాయపడినట్టు తెలిసింది. మహిళా ఎ మ్మెల్యేలు కంటతడి పెట్టినా పట్టించుకోక పోవడంపై వ్యతిరేకత వ్యక్తమైందని చెప్పినట్టు తెలిసింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులను అసెంబ్లీలోకి రానివ్వకుండా అడ్డుకోవడం, ఆ తర్వాత వారిని సెషన్ మొత్తానికి సస్పెండ్ చేయడంపై పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేసినట్టు తెలిసింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాల్సింది కాదనే అభిప్రాయపడినట్టు సమాచారం. ప్రతిపక్షం ఎప్పటినుంచో 22ఏ నిషేధిత మిగతా 3లో..

## ఇందిరమ్మ ఇల్లుకు రూ.5 లక్షలు సరిపోవు..



- కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 10: పేదలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ సర్కార్ ఇస్తున్న రూ.5 లక్షలు సరిపోవని ఆ పార్టీ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వయంగా స్పష్టం చేశారు. శాసన సభలో ఈ విషయమై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడు తూ.. ఇల్లు నిర్మాణ ఖర్చు రూ.10 లక్షల కంటే తక్కువ ఎక్కడా అయిత లేదు.. ఇప్పుడు నిర్మాణ వ్యయం చాలా పెరిగింది.. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణ కార్మికుల సమస్య ఏర్పడ్డది. తక్కువలో తక్కువ ఎక్కడైనా సరే మేస్త్రీలు, లేబర్ చార్జీలకే రూ.3-4 లక్షలు తీసుకుంటున్నారు.. అంతకంటే తక్కువ ఎవరూ అడుగు తలేరు.. మనం ఇన్ని చదరపు అడుగుల్లో కట్టాలని రూల్స్ పెట్టినం.. కానీ కనస్ట్రక్చర్ మెటీరియల్ ధర కూడా పెరిగిపోయింద న్నారు.సడెన్‌గా మిగతా 3లో..

# బీఆర్ఎస్ పై జనాగ్రహం



- శాసనసభను అడ్డుకొనేందుకు ఫాంహౌజ్‌లోనే కుట్ర
- ఈ పరిణామాలు మనకే అనుకూలం
- కుట్రలను సభ్యులంతా ఐక్యంగా తిప్పికొట్టారు
- పోలీసుల్లో కేటీఆర్‌కు రేవంత్‌రెడ్డే కనిపించాడు... అందుకే ఆక్రోశంతో దాడులు
- వచ్చే రెండేండ్ల మీ పని అత్యంత కీలకం
- గెలుపోటములకు అదే గీటురాయి : సీఎల్పీ భేటీలో సీఎం ఏ రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 10: అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజున శాసనసభ ప్రధాన ద్వారం వద్ద, లోపల, బయటా కొనసాగిన పరిణామాలపై బీఆర్ఎస్ నాయకుల తీరును ప్రజలు అసహ్యించుకుం టున్నారని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. దీనిపై ప్రభుత్వ ఆధ్వర్యంలో ఫ్లాష్ సర్వే నిర్వహించామని చెప్పారు. గురువారం హైదరాబాద్ లోని అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం వారికి దిశా నిర్దేశం చేశారు. తమ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఏకరువు పెట్టారు. వాటిని ప్రజలకు వివరించేందుకు వీలుగా పెద్ద ఎత్తున సభను నిర్వహిస్తామని తెలిపారు.అదే సమయంలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మూడ్రోజులపాటు జరిగిన మిగతా 3లో..

# కరెంట్ కోతలపై భగ్గుమన్న రైతన్న..

- విద్యుత్తు లేక.. నీరందక ఎండుతున్న పొలాలు
- అనేక జిల్లాల్లో రోడ్డెక్కిన అన్నదాతలు
- సబ్‌స్టేషన్ల ముట్టడి.. రాస్తారోకోలు
- నాణ్యమైన కరెంటివ్వాలని డిమాండ్



హైదరాబాద్, సెప్టెంబర్ 10: కరెంట్ కోసం రైతులు అరిగోస పడుతున్నారు. విద్యుత్తు కోతలతో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అప్రకటిత కరెంట్ కోతలు, లోవోల్టేజీ సమస్యలు, యూరియా దక్కకపోవడం వంటి సమస్యలపై పోరుబాట పట్టారు. ఇందులో భాగంగా గురువారం రైతులు రాష్ట్రవ్యాప్తంగా మిగతా 3లో..

# స్క్రాప్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం..!



హైదరాబాద్, సెప్టెంబర్ 10: పేట్ బషీరాబాద్ స్టేషన్ పరిధిలోని దూలపల్లి పారిశ్రామిక వాడలో ఉన్న ఒక స్క్రాప్ గోదాములో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. గురువారం రాత్రి అకస్మాత్తుగా మంటలు చెలరేగగా.. క్షణాల్లోనే గోదాము నలుమూలలా అగ్నికీలలు విస్తరించాయి. దాంతో, స్థాని కులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఫైర్ సిబ్బంది.. అగ్నిమాపక యంత్రాల (ఫైర్ ఇంజిన్ల) సహాయంతో తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకురావడం, ప్రాణనష్టం జరగకపోడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.దూలపల్లి పారిశ్రామిక వాడలో ఉన్న ఒక స్క్రాప్ గోదాములో గురువారం రాత్రి ఒక మూలన మంటలు మొదలయ్యాయి. అక్కడ పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన ప్లాస్టిక్, ఇనుము, ఇతర వ్యర్థ పదార్థాలకు మంటలు వ్యాపించడంతో దట్టమైన పొగలు అలుముకున్నాయి. అగ్ని ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి, పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది.. అగ్నిమాపక యంత్రాల (ఫైర్ ఇంజిన్ల) సహాయంతో తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదం జరిగిన సమయంలో గోదాములో కార్మికులు ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో ఆస్తి నష్టం ఎంత మేరకు జరిగింది? ప్రమాదానికి గల కారణాలు ఏంటి? అనేవి తెలుసుకునేందుకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం షార్ట్ సర్క్యూట్ వల్లనే ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# ఢిల్లీ చేరుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..



- **రేపు జాతీయ మహిళా, మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు..!**

హైదరాబాద్, సెప్టెంబర్ 10: అసెంబ్లీ వద్ద తమపై కాంగ్రెస్ ప్రభుత్వం చేయించిన దాడిపై ఫిర్యాదు చేసేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఢిల్లీ వెళ్లారు. మహిళలు అనికూడా చూడకుండా పోలీసులు తమపట్ల అమానుషంగా ప్రవర్తించడంపై జాతీయ మహిళా కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ ఫిర్యాదు చేయనున్నారు. గురువారం సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి, సత్యవతి రాథోడ్, జగదీష్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు ఢిల్లీ చేరుకున్నారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న తమను గేటు వద్ద అడ్డు కొని.. తమపట్ల దురుసుగా, అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదుకు సిద్ధమయ్యారు.

జాతీయ మహిళా కమి షన్ చైర్ పర్స న్, జాతీయమానవ హక్కుల కమిషన్‌ను కలిసి అసెం బ్లీ ఆవరణలో మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడిపై ఫిర్యాదు చేసేందుకు ఓబృందం ఢిల్లీ వెళ్లిం ది. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి, సత్యవతి రాథోడ్, జగదీష్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి లు గురువారం ఢిల్లీ చేరుకున్నారు. శుక్రవారం వీరు జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్, జాతీయ మా నవ హక్కులకమిషన్ కలిసి.. తమపట్ల అమానుష ంగావ్యవహరించినపోలీసులపైకంప్లైంట్ ఇవ్వనున్నారు.

# తెలంగాణలో ప్రభుత్వమే గుండాగిరీకి పాల్పడుతోంది..

- **కేసీఆర్ ఇంటి మీద దాడికి వేలాదిమందిని రేవంత్ పంపాడు..!**



హైదరాబాద్, సెప్టెంబర్ 10: తెలంగాణలో ప్రభుత్వమే గుండాగిరీకి పాల్పడుతోందని, కేసీఆర్ ఇంటి మీద దాడికి వేలాదిమందిని రేవంత్ రెడ్డి పంపాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. అసెంబ్లీ వద్ద పోలీసులు చేసిన దాడిపై మానవ హక్కుల కమిషన్, మహిళా కమిషన్ దగ్గర ఫిర్యాదు చేసేందుకు మహిళా ఎమ్మెల్యేలతో కలిసి ఆయన గురువారం ఢిల్లీకి వెళ్లారు.మహిళా ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి ఢిల్లీకి వెళ్లిన జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీకి వెళ్తున్న తమను రాష్ట్ర పోలీసులే అడ్డగించి దాడి చేశారని, తమ పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల అసభ్యంగా ప్రవర్తించారని తెలిపారు. కేసీఆర్ ఇంటి మీదకు దాడి చేయడానికి రేవంత్ రెడ్డే పోలీస్ ఎస్కార్ట్‌ను ఇచ్చి వేలాది మంది గూం డాలను పంపించాడని ఆయన ధ్వజమెత్తారు.ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్( AI) జనరేటెడ్ ఫోటోలను చేసి తమ నాయకుల మీద 4 కేసులు పెట్టారని తెలిపిన జగదీశ్ రెడ్డి.. తమ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై దాడి చేసి తిరిగి వారి మీదనే కేసులు పెట్టారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఇలాంటి అరాచకాలకు సంబంధించి మానవ హక్కుల కమిషన్ దగ్గర, మహిళా కమిషన్ దగ్గర ఫిర్యాదు చేయడానికి వచ్చామని మాజీ మంత్రి పేర్కొన్నారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



హైదరాబాద్, సెప్టెంబర్ 10: అక్రమ అరెస్టులు ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు నిదర్శనమని బీఆర్ఎస్వీ నాయకులు పస్తం అనిల్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్వీ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కాకతీయ యూని వర్సిటీ మొదటి గేటు ఎదుట గురువారం భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పై పోరాడుతున్న బీఆర్ఎస్వీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్యని మండిపడ్డారు. అరెస్టులతో విద్యార్థి లోకం గొంతు నొక్కలేరని పేర్కొన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ, పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను భేషరతుగా విడుదల చేయాలని, లేనిపక్షంలో కాకతీయ విశ్వవిద్యాలయం వేదికగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ బీఆర్ఎస్వీ రాష్ట్ర సీనియర్ నాయకు లు కత్తెరపల్లి దామోదర్, కోరపెల్లి రాజేష్, అభిలాష్, రాసూరి రాజేష్ పాల్గొన్నారు.

# హైవే పనులు ఆలస్యంపై సిగ్గుపడుతున్నా..

### ప్రారంభోత్సవానికి నేను రాను: నితిన్ గడ్కరీ





పనాజీ, సెప్టెంబర్ 10: : ముంబై-గోవా రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగడంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనుల ఆలస్యంపై తాను సిగ్గుపడుతున్నట్లు చెప్పారు. అందుకే ఆ ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభోత్సవానికి తాను హాజరుకా బోనని ఆయన అన్నారు. గోవా రాజధాని పనాజీ సమీపంలోని పోర్వోరిమ్ వద్ద ఆరు లేన్ల ఎలివేటెడ్ రోడ్ కారిడార్‌ను కేంద్ర రహ దారి రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గురువారం ప్రారంభించారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, కేంద్ర మంత్రి శ్రీపాద నాయక్, రాష్ట్ర ప్రజా పనుల శాఖ మంత్రి దిగంబర్ కామత్, పర్యాటక శాఖ మంత్రి రోహన్ ఖౌంటే తదితరులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.కాగా, ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడారు. ముంబై-గోవా రహదారి విస్తరణ పనులు నత్తనడకన సాగడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'ముంబై-గోవా హైవే పనులు ఇంత ఆలస్యం కావడం నాకు సిగ్గుగా అనిపించింది. అందుకే దాని ప్రారంభోత్సవానికి నేను రానని ముందే ప్రకటిస్తున్నా' అని అన్నారు.మరోవైపు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో జాప్యం, నాసిరకం పనులకు బాధ్యులైన కాంట్రాక్టర్లు, అధికారులపై కఠిన చర్యలు చేపడతానని నితిన్ గడ్కరీ హెచ్చరించారు. 'ఒక సంవత్సరంలోపే అత్యధిక సంఖ్యలో కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్ చేసి వారిపై చర్యలు తీసుకుంటా. అధికారులను సస్పెండ్ చేసి ఒక రికార్డు సృష్టించాలనుకుంటున్నా. ఇప్పుడు నేను దీన్ని ఆపబోను' అని అన్నారు.అలాగే అక్టోబర్‌లో ముంబై ఎయిర్‌పోర్ట్‌లో దిగి రోడ్డు మార్గంలో గోవాకు ప్రయాణించి ఆ రహదారిని స్వయంగా తనిఖీ చేస్తానని నితిన్ గడ్కరీ తెలిపారు. ఆ రహదారి ప్రయాణ సౌకర్యవంతంగా ఉందో లేదో అంచనా వేసి చర్యలు తీసుకుంటానని ఆయన వెల్లడించారు.

# నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సబ్ స్టేషన్ ఎదుట రైతుల ధర్నా



హైదరాబాద్, సెప్టెంబర్ 10: వ్యవసాయానికి 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ రైతులు జాతీయ రహదారి 167 పై రాస్తారోకోను చేపట్టారు. మక్తల్ మండలం గుడిగండ్ల, జక్లేర్ గ్రామాలకు చెందిన రైతులు గుడిగండ్ల సబ్ స్టేషన్ ముట్టడించారు. జక్లేర్ గ్రామంలో జాతీయ రహదారిపై బీజేపీ నాయకులు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.గుడిగండ్ల గ్రామంలో బీఆర్ఎస్ ( దీ=ూ ) నాయకులు జాతీయ రహదారిపై బైఠాయించి, వ్యవసాయానికి నిరంతరంగా 24 గంటల ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ సగం ముగుస్తున్న సమయంలో, వర్షాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాం గానికి, కరెంటు కోతలతో పాటు, అరా కోరా కరెంటు సరఫరా వల్ల కొద్దిపాటి సాగు చేసుకున్న పంటలు సైతం కా పాడుకోలేక పోతున్నామని వాపోయారు. వచ్చే ఐదు గం టలలో సైతం కరెంటు ఎప్పుడు పోయి ఎప్పుడు వస్తుందో తెలియక, రైతుల సతమతమవుతుంటే, నాణ్య తలేని కరెం టు విడుదల చేస్తున్నాడం వల్ల మోటర్లు, మోరాయి ంచడం తోపాటు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఈ నవీన్ కుమార్ జాతీయ రహదారిపై రైతులు చేపడు తున్న ధర్నా వద్దకు చేరుకొని రైతులకు వ్యవసాయానికి 12 గంటల పాటు నిరంతరపాయంగా విద్యుత్ సరఫరాను అందించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# రేవంత్ రెడ్డికి సొంత ఊరి నుంచే కౌంట్‌డౌన్



### హరీష్‌రావు

నాగర్‌కర్నూల్,సెప్టెంబర్ 10: : రాష్ట్ర రైతాంగం కరెంట్ కోతలతో సతమతమౌతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లి సమీపంలోనే రైతులు కరెంట్ కోసం రోడ్డెక్కడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనమని అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లి సమీపంలోని శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై రైతులు మెరుపు ధర్నాకు దిగడం, ట్రాక్టర్లతో రాస్తారోకో చేయడం ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతూ రేవంత్ రెడ్డికి కౌంట్‌డౌన్ ( జశీబత్‌ఽశీషఅ ) మొదలైందన్నారు. పంటలు ఎండిపో తుంటే రైతులు రోడ్డెక్కారు..

కానీ ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టింపు లేకపోవడం దుర్మార్గమని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు 24 గంటల కరెంట్ హామీ ఇచ్చి, ఇప్పుడు రైతులకు 6--8 గంటల విద్యుత్ కూడా సరఫరా చేయకపోవడం శోచనీయమని అన్నారు. రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం, వారి గోడును పట్టించుకోకుండా చోద్యం చూడడం విడ్డూరమని తెలిపారు. ముఖ్యమంత్రి సొంత గ్రామానికి కూతవేటు దూరంలోనే రైతులు కరెంట్ కోసం జాతీయ రహదారిపైకి రావాల్సి పరిస్థితిని వస్తే దాన్ని 'ప్రజా పాలన' అంటారా? అని నిలదీ శారు.సొంత ఇలాకాలోని రైతుల సమస్యలే పరిష్కరించలేని సీఎం , తెలంగాణలోని లక్షలాది మంది రైతుల సమస్యలను ఎలా పరిష్కరిస్తారు? ఇదేనా కాంగ్రెస్ తెచ్చిన 'మార్పు' . రైతుల ఆక్రందన రేవంత్ రెడ్డికి వినిపించడం లేదా ? ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మొద్దునిద్ర వీడి రైతుల పొలాలకు 24 గంటల కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



ఆదిలాబాద్ సెప్టెంబర్ 10: ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా కె ) గ్రామస్థులు మరోసారి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గురువారం గ్రామస్థులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి గ్రామంలో దళితులకు చేసిన మేలును గుర్తు చేసుకున్నారు.గ్రామంలో దళిత బస్తీ పథకంలో దళిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 3 ఎకరాలు భూమి ఇచ్చి కూలీలుగా ఉన్న వారిని రైతులుగా చేసిన ఘనత కేసీఆర్ దేనని పేర్కొన్నారు. దళితుల కోసం దళిత బంధు పథకం పెట్టిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, కేసీఆర్ గారి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగింది అని వెల్లడించారు. దళిత డిక్లరేషన్ పేరిట దళితులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆరోపించారు.ఎన్నికల్లో దళితులకు కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చింది , అధికారంలో వచ్చాక హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో ఎవరు దరఖాస్తు పెట్టకుండానే ప్రతి ఒక్క రైతుకి రైతు బంధు వచ్చిందని, పెండ్లి అయినా ఆడపిల్లకు కల్యాణలక్ష్మి ఇచ్చాడని, రైతు చనిపోతే 5 లక్షలు రైతు బీమా , బాలింతలకు కేసీఆర్ కిట్ , ఎన్నో సంక్షేమ పథకాలతో పేద ప్రజలను ఆదుకొన్న గొప్ప మనస్సు ఉన్న కేసీఆర్ అని ప్రశంసించారు.రేవంత్ రెడ్డి మాత్రం 100 రోజుల్లో 6 గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలు అమలు చేస్తా నని చెప్పి 1000 రోజులు అవుతున్న అమలు చేయక మోసం చేస్తున్నా డని, తమ బ్రతుకులు మారాలంటే కేసీఆర్ సారే రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, తిరుపతి, విఠల్, మారుతి, దత్త, ప్రహ్లాద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# (మొదటిపేజీ తరువాయి)

## డాలర్ ఆధిపత్యానికి 'బ్రిక్స్' బ్రేకులు!

పిలుపునిచ్చింది. ఇది సరిహద్దు వాణిజ్య, ఆర్థిక రంగంలో డాలర్ ఆధిపత్యంపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గించడానికి ఈ కూటమి చేస్తున్న విస్తృత ప్రయత్నాలకు సంకేతం. ఉమ్మడి బ్రిక్స్ కరెన్సీని గానీ లేదా డాలర్‌ను భర్తీ చేసే ఉద్దేశపూర్వక అజెండాను గానీ తాము సమర్థించడం లేదని పదేపదే స్పష్టం చేసినప్పటికీ ఈనెల 12, 13 తేదీలలో సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న భారత్ తన బ్రిక్స్ భాగస్వాములతో డీ-డాలరైజేషన్(డాలర్ రహిత ఆర్థిక వ్యవస్థ)పై చర్చించే అవకాశం ఉందని తెలుస్తున్నది.

## డాలర్‌పై బ్రిక్స్ ఏం చెప్పింది?

ప్రపంచంలో ఆధిపత్యం కలిగిన కరెన్సీగా ఉన్న అమెరికా డాలర్‌ను తొలగించాలని 2025లో బ్రిక్స్ కూటమి స్పష్టంగా ఒత్తిడి చేయలేదు. దీనికి బదులుగా ప్రాజెక్టులు, కార్యక్రమాల కోసం వినూత్న ఆర్థిక పద్ధతులు, విధానాలను సులభతరం చేయడం, విస్తరించడంపై బ్రిక్స్ ఇంటర్‌బ్యాంక్ సహకార యంత్రాంగం దృష్టి సారించడాన్ని కూటమి నాయకులు స్వాగతించారని 2025 శిఖరాగ్ర సదస్సు ప్రకటన పేర్కొంది. స్థానిక కరెన్సీలలో ఆర్థిక పెట్టుబడికి ఆమోదయోగ్యమైన విధానాలను అన్వేషించే ప్రయత్నాలకు కూడా నాటి సదస్సు మద్దతు తెలిపింది. ఉమ్మడి బ్రిక్స్ కరెన్సీని ప్రతిపాదించడానికో లేదా అమెరికా డాలర్‌ను పూర్తిగా భర్తీ చేయడానికో కాకుండా, వాణిజ్య , ఆర్థిక లావాదేవీల్లో జాతీయ కరెన్సీల వినియోగాన్ని విస్తరించాలని కూటమి విస్తృత అజెండాను ఈ ప్రకటన నొక్కి చెప్పింది. ఉమ్మడి బ్రిక్స్ కున్సీ విధానం విషయంలో భారత్ మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తూ వస్తున్నది. డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించడాన్ని భారత్ సమర్థించినప్పటికీ ప్రత్యేక బ్రిక్స్ కరెన్సీ ఏర్పాటుకు మాత్రం ఎప్పుడూ మొగ్గు చూపలేదు. అమెరికా డాలర్ స్థానాన్ని భర్తీ చేయడం భారత్ విధానం కాదని విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్ జైశంకర్ గత ఏడాది స్పష్టం చేశారు. ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా డాలర్ పాత్ర ప్రపంచ ఆర్థిక స్థిరత్వానికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఆగస్టులో వాణిజ్య, పరిశ్రమల శాఖల మంత్రి పీయూష్ గోయల్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రత్యేక బ్రిక్స్ కరెన్సీకి భారత్ అనుకూలంగా లేదని ఆయన పేర్కొన్నారు. అయితే సరిహద్దు వాణిజ్య, పర్యాటక చెల్లింపులను సులభతరం చేయడానికి బ్రిక్స్ దేశాల అధికారిక డిజిటల్ కరెన్సీలను అనుసంధానించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) ప్రతిపాదించింది. సులభతరమైన సరిహద్దు లావాదేవీల కోసం బ్రిక్స్ దేశాలు తమ వేగవంతమైన చెల్లింపుల వ్యవస్థలను సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీలను అనుసంధానించే ఆలోచనలో ఉన్నాయని ఆగస్టులో ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులలో యువాన్(చైనా కరెన్సీ) వినియోగాన్ని ప్రపంచవ్యాప్తంగా గణనీయంగా విస్తరించేందుకు పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా ఆగస్టులో తన పదేండ్ల వ్యూహం కింద ప్రణాళికలను వెల్లడించింది. ఈ కరెన్సీ వినియోగాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరింపచేసేటపుడే మారకపు రేటు స్థిరత్వాన్ని కూడా కాపాడాలని ఆ కేంద్ర బ్యాంక్ యోచిస్తున్నది. అయితే రష్యా మాత్రం పాశ్చాత్య ఆంక్షలు , డాలర్ ఆధారిత ఆర్థిక వ్యవస్థ అందుబాటుపై ఉన్న పరిమితులను దృష్టిలో ఉంచుకుని తన వైఖరిని స్పష్టం చేసింది. అయితే తాము అధికారికంగా డాలర్ రహిత ఆర్థిక లావాదేవీలను సమర్థించడం లేదని రష్యా పేర్కొన్నట్లు తెలుస్తున్నది. రష్యా డీ-డాలరైజేషన్‌కు ప్రయత్నించడం లేదని, ఆమోదయోగ్యమైన ఏ చెల్లింపు పద్ధతికైనా సిద్ధంగా ఉందని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఈనెల 8న అన్నారు. ఢిల్లీలో జరుగనున్న బ్రిక్స్ సదస్సులో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పాల్గొంటారని భావిస్తున్న కొన్ని రోజుల ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## ప్రజల్లో వ్యతిరేకత లేదు..

భూములు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, నీటి హక్కులకు సంబంధించి ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. వారిని సస్పెండ్ చేయకుండా ప్రతిపక్ష సభ్యులు సభలో ఉండగానే వీటిపై చర్చ పెడితే బాగుండేదనే చెప్పినట్టు తెలిసింది. ఇప్పుడు చర్చ పెట్టడం వల్ల ఏం లాభమని ప్రశ్నించారని సమాచారం. ప్రతిపక్షాన్ని బయటకు పంపి ప్రభుత్వమే సొంత డబ్బా కొట్టుకుంటుందనే మెసేజ్ ప్రజల్లోకి వెళ్తుందనే ఎమ్మెల్యేలు అభిప్రాయపడినట్టు తెలిసింది. ప్రతిపక్షాలు డిమాండ్ చేసినట్టు చర్చ పెట్టకుండా, వారిని ఎదుర్కోలేక ప్రభుత్వమే పారిపోయిందని ప్రజల్లోకి సంకేతాలు వెళ్తాయని చెప్పినట్టు సమాచారం.

## విద్యుత్తు కోతలతో అన్నదాతకు గుండెకోత

రైతుల సమస్యలపై రాష్ట్ర సర్కార్‌ను హరీశ్ నిలదీశారు. పాలమూరు బిడ్డనని, పాలమూరు పులినంటూ చెప్పుకొనే రేవంత్‌రెడ్డి నీటి వినియోగంలో మాత్రం పిల్లిలా వ్యవహరిస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఫలితంగా ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల్లో సాగు, తాగునీటికి ప్రజలు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

## ఇందిరమ్మ ఇల్లుకు రూ.5 లక్షలు సరిపోవు..

ఇల్లు కట్టేసరికి ట్రాక్టర్‌లో ఇసుక తెచ్చుకో వాలన్నా, మెటల్ ధర, లేబర్ ఛార్జీలు పెరిగిపోయాయి. ఈ క్రమంలో రూ.5-7 లక్షల్లో అయ్యేది కాస్తా.. రూ.10-15 లక్షల మధ్యన ఖర్చవుతుంది. ఇది ఎక్కడ చెక్ చేసినా రూ.10 లక్షల కంటే తక్కువ ఎక్కడా అయితలేదన్నారు. చాలా మంది ఇల్లు వచ్చిందని సంతోషం గా ఉన్నారు. కొందరేమో డబ్బుల్లేక స్టార్ట్ చేసుకోలేదు.. బేస్‌మెంట్ కూడా మొదలుపెట్టలేదు. ఇల్లొచ్చింది కదా మీ ఊరిలో 27 ఇండ్లు వస్తే ఏడుగురు స్టార్ట్ చేయలేదంటే.. మా దగ్గర మొదలుపెట్టేందుకు డబ్బుల్లేవ్ సార్ అంటున్న రు. కొందరేమో డబ్బులు సరిపోక మొదలుపెట్టినం సార్ ఎటుకాకుండా అని చెప్పి.. భార్య బంగారం తాకట్టు పెట్టో,, అప్పు తీసుకొచ్చి మేం ఇల్లు కట్టుకున్నం కానీ డబ్బులు సరిపోకపోయేసరికి మాకు అప్పులైనయ్ అంటున్నారని.. కాబట్టి ఇందిరమ్మ ఇళ్ల బడ్జెట్‌ను పెంచాలని కోరుతున్నా అని కోమటిరెడ్డి పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పై జనాగ్రహం

బీఆర్ఎస్ నేతల హైడ్రామాపై చేపట్టిన ఫ్లాష్ సర్వేలో అనేక అంశాలు వెల్లడయ్యాయని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ తీరు, ఆ పార్టీకి చెందిన సభ్యుల ప్రవర్తనను ప్రజలు అసహ్యించుకుంటున్నారనే విషయం సర్వేలో తేలిందన్నారు. మూడ్రోజుల్లో గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సస్పెన్షన్, లైంగిక వేధింపుల కేసు నమోదు తదితరాంశాలకు సంబంధించి సోషల్ మీడియాలో వచ్చే వార్తలను నమ్మొద్దని సూచించారు. పరిస్థితి ప్రభుత్వానికి, కాంగ్రెస్‌కే అనుకూలంగా ఉందని సీఎం వ్యాఖ్యానించారు. శాసనసభ, మండలిలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సభ్యులు అనుసరిస్తున్న తీరుపై ఆయన ఈ సందర్భంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు సజావుగా జరగకుండా ఉండేందుకు, సభను అడ్డుకునేందుకు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాం హౌజ్ లోనే కుట్రలు పన్నారని ఆరోపించారు. అధికారం పోయినా అహంకారం వీడని బీఆర్ఎస్ నాయకులు పోలీసు అధికారులను, ప్రజా ప్రతినిధులను దూషించి మూడు రోజులపాటు సభలో గందరగోళం సృష్టించారని గుర్తుచేశారు. అధికారులపై అనుచితంగా వ్యవహరించడం, మహిళా అధికారుల ముందు టీషర్టులు విప్పి ఇబ్బంది కలిగించటం లాంటి చర్యలతో బీఆర్ఎస్ దుందుడుకు చర్యలు పరాకాష్టకు చేరాయన్నారు. శాసన సభాపతిని అత్యంత అభ్యంతరకరంగా దూషించటం చరిత్రలో ఎప్పుడూ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ సిబ్బందిలో రేవంత్ రెడ్డి కనిపించినట్టు కేటీఆర్ అక్రోశంతో ఊగిపోయి... వారిపై దాడులు చేయించారని ఎద్దేవా చేశారు. జరిగిన దాడులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కార్యక్రమం చేపడితే దళితులు నడిచిన నేలను శుద్ధి చేసి అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ కుట్రలను శాసనసభలోపల, బయటా బలంగా తిప్పి కొట్టి, ప్రభుత్వంపై జరిగిన కుట్రను ప్రజలకు విడమరిచి చెప్పారంటూ ఆయన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అభినందించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు వీలుగా మూడు రోజులపాటు జరిగిన అన్ని సంఘటనలపై విచారణ చేపట్టామని తెలిపారు.

## కరెంట్ కోతలపై భగ్గుమన్న రైతన్న..

ఆందోళనలు చేపట్టారు. సబ్‌స్టేషన్లను ముట్టడించి, రహదారులపై రాస్తారోకోలు చేపట్టి సర్కార్ తీరుపై మండిపడ్డారు. వనపర్తి జిల్లా కడుకుంట్ల, పెద్దగూడెం గ్రామాల రైతులు కడుకుంట్ల సబ్‌స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. జోగులాంబ గద్వాల జిల్లా రాజోళి మండలం మాన్‌దొడ్డి సబ్‌స్టేషన్ ను ముట్టడించారు. నారాయణపేట జిల్లా మక్త ల్ మండలం గుడిగండ్ల, జక్లేర్ గ్రామాల రైతు లు గుడిగండ్ల సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. సమీపంలోని జాతీయ రహదారిపై ధర్నాకు దిగారు. నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తడ్‌పాకల్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం చుక్కాపూర్‌లో రోడ్డుపై బైఠాయించారు. పాల్వంచ మండలం మర్రి వద్ద రోడ్డుపై నిరసన తెలిపారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో రాస్తారోకో చేసి విద్యుత్తు అధికారులకు వినతిపత్రం అందజేశారు. నిర్మల్ జిల్లా లోకేశ్వరంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు సబ్‌స్టేషన్ ఎదుట బైఠాయించారు. అనంతరం లాగ్‌బుక్ పరిశీలించగా 8 గంటలు మాత్రమే ఇస్తున్నట్టు ఉం డగా.. మరి ఎందుకు 24 గంటలు ఇస్తున్నామని అబద్ధాలు చెప్తున్నారని ఏఈ శివకుమార్‌ను నిలదీశారు. యాదాద్రి జిల్లా ఆలేరు మం డలం కొలనుపాక సబ్‌స్టేషన్ వద్ద మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్‌రెడ్డితోపాటు రైతులు ధర్నాకు దిగారు. 18 గంటలు ఇచ్చే కరెంట్ ఇప్పుడు 12 నుంచి 8 గంటలకు తగ్గిపోవడంతో పంటలు ఎండుతున్నాయని ఆగ్ర హం వ్యక్తం చేశారు. భువనగిరి మండలం తుక్కాపురంలో సర్పంచ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు ఆధ్వర్యంలో రైతు లు సబ్‌స్టేషన్ ముట్టడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట లో రైతులు రోడ్డుపై ధర్నా చేశారు. దమ్మన్నపేట రైతులు ట్రాన్స్‌ఫార్మర్ వద్ద నిరసన తెలిపారు. యూరియా కొరత, కరెంట్ కోతలపై రుద్రంగిలోని సబ్‌స్టేషన్ వద్ద రైతులతో కలిసి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం రోడ్డుపై బైఠాయించారు. జగిత్యాల జిల్లా మల్లాపూర్ మం డలం పాతదాంరాజ్‌పల్లి, సంగెం-శ్రీరాంపూ ర్, వాల్గొండ గ్రామాలకు చెందిన రైతులు కొత్తదాంరాజ్‌పల్లిలోని సబ్‌స్టేషన్ ఎదుట ప్రధాన రహదారిపై బైఠాయించారు. రాయికల్ సబ్‌స్టేషన్ ఎదుట జగిత్యాల-రాయికల్ ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో చేపట్టారు.

# రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు సవాల్



**హైదరాబాద్, సెప్టెంబర్ 10 :** రేవంత్ రెడ్డి మార్ఫల్స్‌తో మమ్మల్ని ఎత్తడం కాదు.. మోటార్లు ఆన్ చేసి రైతులకు నీళ్లు ఎత్తు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సవాల్ విసిరారు. ఆయన మాట్లాడుతూ.. అదే మహబూబ్ నగర్ జిల్లాలో భీమా ప్రాజెక్టులో 3 మోటార్లు ఉంటే ఒక్క మోటార్ మాత్రమే నడుపుతున్నారు. నికర జలాల కేటాయింపులున్న ప్రాజెక్ట్ భీమా. కానీ ఏ జలా ల కేటాయింపులు లేని, బేసిన్ లేని వెలిగొండకి మాత్రం చంద్రబాబు నీళ్లు తీసుకుపోతడు.. బేసిన్లు ఉన్న నికర జలాల కేటాయింపులు ఉన్న అన్ని అనుమతులున్న భీమా మోటార్లు ఎందుకు నడపడం లేదు రేవంత్ రెడ్డి.. ఇదేనా నీకు పాలమూరు మీద ఉన్న ప్రేమ అని హరీశ్ రావు అడిగారుకరువు పీడిత ప్రాంతం నడిగడ్డ, గద్వాల, అలంపూర్ ప్రాంతానికి నీళ్లిచ్చే నెట్టంపాడులో 4 మోటార్లు ఉంటే ఒకటే నడుపుతున్నారన్నారు హరీశ్ రావు. కోయిల్ సాగర్‌లో 3 మోటార్లు ఉంటే ఒక్కటే నడుపుతున్నారు. రెండు మోటార్లు నడిపితేనే కోయిల్ సాగర్ నిండడానికి 3 నెలలు పడుతుంది.. ఇప్పుడు నువ్వు ఒక్కటే మోటార్ నడిపితే అది నిండడానికి 6 నెలలు పడుతుంది. 6 నెలల వరకు జూరాల ప్రాజెక్టులో నీళ్లు ఉంటాయా..? కోయిల్ సాగర్ నిండుతదా అని ప్రశ్నించారు. నీళ్లు ఉండి మోటార్లు నడపలేని చాతకాని ముఖ్య మంత్రిని నిన్నే చూస్తున్నా న్నారు. బీఆర్ఎస్ ఉన్నప్పుడు 2014-15 నుండి 2023-24 వరకు ప్రతి సంవ త్సరం వచ్చిన కృష్ణ నది నీళ్లలో 45 శాతం నుండి 30 శాతం ఎత్తామని.. కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 లో 28.49 శాతం నీళ్లు ఎత్తారు, 2025-26లో 25 శాతం మాత్రమే ఎత్తారని హరీశ్ రావు తెలిపారు. దీన్ని బట్టి ఎవరు తెలంగాణ ప్రయోజనాలు కాపాడారో అర్థంకావడం లేదు. తెలంగాణఏర్పడిన తర్వాత కృష్ణజ లాల్లో అతి తక్కువ సాగు నీరు వాడుకున్నది ఈ మూడు సంవత్సరాలలో నేనన్నారు.

## బ్రదర్స్ కోసమే రేవంత్ ఫ్యూచర్ సిటీ..




- అక్రమాలపై నిలదీస్తామనే సస్పెన్షన్
- అనుముల సోదరులకు అప్పనంగా దోచిపెడ్తున్న సర్కార్

**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** ఫ్యూచర్‌సిటీ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.కోట్లు విలువజేసే భూములను వారి సోదరులకు అప్పనంగా పం చిపెడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. పరిశ్రమల పేరుతో ప్రభుత్వం సేకరిస్తున్న భూములను కొల్లగొట్టేందుకు అడ్రస్ లేని కంపెనీలను సృష్టించి వాటి పేర్లమీద కాజేస్తున్నారని మండి పడ్డారు. కొండల్‌రెడ్డికి చెందిన టెస్సెరాక్ట్ అనే కంపెనీకి రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో ఐదెకరాల భూమిని నిబంధనలకు విరుద్ధంగా కేటాయించారని, ప్రస్తుతం మార్కెట్‌లో ఆ భూమి విలువ సుమారు రూ.200కోట్ల దాకా ఉంటుందని పేర్కొన్నారు. భూ బదలాయింపుపై ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు. గురువారం రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ సమీపం లోని ఫ్యూచర్‌సిటీలో సీఎం సోదరుడు కొండల్‌రెడ్డికి అక్రమంగా కేటాయించిన భూమిని పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్, హరీశ్ రావు పరిశీలించారు. తుక్కుగూడ ఓఆర్ఆర్ నుంచి కొండల్‌రెడ్డికి కేటాయించిన భూమి వరకు వందలాది కార్లు, బైకులతో ర్యాలీగా వారు అక్కడికి చేరుకున్నారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మా ట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బాగుపడింది కేవలం సీఎం సోదరు లేనని ఎవరైనా చెప్తారని విమర్శించారు. ముఖ్య మంత్రి ఇటీవల దావోస్‌లో ఇజ్రాయెల్, తదితర దేశాల కంపెనీల నుంచి పెట్టుబడులు తెచ్చేందుకు కుదుర్చుకున్న ఒప్పందాలు కూడా ఆయన సోద రుల కోసమేనని వ్యాఖ్యానించారు. సీఎం సోదరుల అక్రమాలను అసెంబ్లీలో నిలదీస్తామనే భయంతోనే తనను, తమ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అసెంబ్లీ నుంచి బహిష్కరించినా ప్రభుత్వ వైఫల్యా లను ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని స్పష్టం చేశా రు. త్వరలోనే రంగారెడ్డి జిల్లాలో ఊరూరా సద స్సులు ఏర్పాటుచేసి బండారాన్ని బయటపెడు తా మని చెప్పారు. ముఖ్యమంత్రి సోదరులు కొండ ల్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి భూ దందాలపై బీజేపీ ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలు చీకటి దొంగలని బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి సోదరులతో పాటు ముఖ్యమంత్రిపై ఈడీ లేదా సీబీఐతో విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## నేడు బ్యాంకు ఉద్యోగుల సమ్మె

- 5 రోజుల పనిదినాలకు డిమాండ్
- వరుస సెలవులతో బ్యాంక్ సేవలకు అంతరాయం




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:** దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలంటూ బ్యాంకు యూనియన్లు శుక్రవారం దేశవ్యాప్తంగా సమ్మెను చేపడుతున్నాయి. శని, ఆదివారాలతోపాటు సోమవారం వినాయక చవితి కావటంతో వరుసగా నా లుగు రోజులపాటు బ్యాంక్ సేవలకు అంత రాయం కలుగనున్నది. వారానికి ఐదు రోజుల బ్యాం కింగ్ విధానం అమలు సహా పలు డిమాండ్లపై యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్‌బీయూ) ఈ నెల 11 దేశవ్యాప్త సమ్మె నిర్వ హించనుండటంతో తమ బ్యాంకు శాఖలు మూత పడనున్నాయని ఎస్‌బీఐ ఒక ప్రకటనలో తెలిపింది. నగదు అవసరాల కోసం ఏటీఎంలు, డిపాజిట్ వెండింగ్ మెషిన్లను వినియోగించుకోవాలని ఖాతాదారులకు సూచించింది. బ్యాంకుల పనితీరు ఆధారంగా ఉద్యోగులకు చెల్లించే ప్రోత్సాహకాలను సమీక్షించాలని, ప్రైవేటీకరణ ప్రయత్నాలను నిలిపివేయాలన్న డిమాండ్లతో యూఎఫ్‌బీయూ ఈ సమ్మెకు పిలుపునిచ్చింది. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో మరోసారి సమ్మె చేస్తామని తెలిపింది. అప్పటికీ కేంద్ర ప్రభుత్వం దిగి రాకుంటే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని బ్యాంకు యూనియన్లు హెచ్చరిస్తున్నాయి.

## సీఎం మారినా పాలన మారలే!

- డీకే వంద రోజుల పాలనపై కన్నడ ప్రజల విమర్శలు



**బెంగళూరు, సెప్టెంబర్ 10:** కర్ణాటక ముఖ్య మంత్రిగా డీకే శివకుమార్ పాలనకు 100 రోజులు పూర్తయ్యింది. ముఖ్యమంత్రి మారినా పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఈ ఏడాది జూన్ 3న శివకుమార్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. సీఎంగా సమర్థవంతమైన పాలనతో పాటు అసంతృప్తితో ఉన్న వారిని బుజ్జగించాల్సిన తక్షణ బాధ్యత ఆయనపై పడింది. అయితే వందరోజుల పాలనలో పలు వైఫల్యాలు చోటుచేసుకున్నాయి. పార్కుల సవరణ బిల్లుపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. మహర్షి వాల్మీకి షెడ్యూల్డు తెగల అభివృద్ధి కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాలపై మంత్రి బీ నాగేంద్ర రాజీనామా చేయాల్సి వచ్చింది. బిడది జీబీఐటీ టౌన్‌షిప్ ప్రాజెక్టుపై రైతులు, స్థానికులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు తమ భూమిని ఇచ్చే ప్రసక్తి లేదని వారు తెగేసి చెబుతున్నారు. కర్ణాటక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రశ్నపత్రాలు లీక్, ఓఎంఆర్ షీట్ల తారుమారు, పేపర్ల మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని పలువురు అభ్యర్థులు ఆరోపించారు. లక్షలాది రూపాయలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలను అమ్ముకుందని బీజేపీ విమర్శించింది.

## ఏసీబీకి పట్టుబడ్డ ఉద్యోగులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** నగరంలో ఇద్దరు ఉద్యోగులు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. సెక్రటేరియట్‌లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఆనందేసి రాఘవేందర్ , పరిశ్రమ భవన్‌లో సీనియర్ అసిస్టెంట్ మేడి వినోద్ రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు. సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన రూ.2 లక్షల మెడికల్ రీయింబర్స్‌మెంట్స్ చెక్ కోసం సదరు ఉద్యోగులను సంప్రదించగా అందుకు ఇద్దరు లంచం డిమాండ్ చేశారు. మొదటి విడతగా రాఘవేందర్ రూ.5 వేలు తీసుకోగా మలి విడతగా సీనియర్ అసిస్టెంట్ మేడి వినోద్ రూ.లక్షా తీసుకుంటూ పట్టుబడ్డాడు. ఇద్దరిపై కేసు నమోదు చేసి నాంపల్లి జుడిషియల్ కోర్టులో హాజరుపరిచామని ఏసీబీ అధికారులు వివరించారు.

## ఎత్తిపోతల నిర్వహణలో విఫలం

**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** రాష్ట్రంలోని ఎత్తిపోతల పథకాల నిర్వ హణలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని హరీశ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని ఎల్లూరు పంప్‌హౌస్‌లో రెండు మోటర్లు మాత్రమే పనిచేస్తున్నాయని తెలిపారు. అవి కూడా నిరంతరం కాకుండా ఆన్‌ఆఫ్ పద్ధతిలో నడుస్తున్నాయని, సగటున రోజుకు 11 గంటలే పనిచేస్తున్నాయని తెలిపారు. 24 గంటలూ ఐదు మోటర్లు నడిపే సామర్థ్యం ఉన్నా అలా చేయడం లేదని, రోజుకు సుమారు 1,600 క్యూసెకుల నీరు రావాల్సిన చోట 700 క్యూసెకులే వస్తున్నాయని, 4,000 క్యూసెకులు ఎత్తగలిగే సామర్థ్యం ఉన్నా 700 క్యూసెకులకే పరిమితం చేశారని విమర్శించారు. 'భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ మోటర్లదీ ఇదే పరిస్థితి. భీమా ప్రాజెక్టులో మూడు మోటర్లు ఉంటే ఒక మోటరే నడుపుతున్నరు. నెట్టెంపాడులో నాలుగింటికి ఒకటి, కోయిల్‌సాగర్‌లో మూడింటికి ఒకటి మాత్రమే నడుపుతున్నరు' అని మండిపడ్డారు. బేసిన్‌లో లేని వెలిగొండ ద్వారా ఏపీకి నీళ్లు తరలిపో తుంటే, బేసిన్‌లో హక్కుగా ఉన్న తెలంగాణ ప్రాజెక్టులకు నీళ్లు అం దించడంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నదని ప్రశ్నించారు.

## మంత్రి జార్కిహోళి ఇంట్లో ఈడీ సోదాలు..

రూ.3 కోట్ల నగదు స్వాధీనం



**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** కర్నాటక ప్రజాపనుల శాఖ మంత్రి సతీశ్ జార్కిహోళికి సంబం ధించిన నివాసాలు, కార్యాలయాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు నిర్వహించిన సోదాలు ముగిశాయి. దాదాపు 37 గంటల పాటు ఈ తనిఖీలు కొనసాగాయి. సోదాల్లో లభించిన నగదు తనదేనని, దానికి సంబంధించిన పత్రాలను సమర్పిస్తానని మంత్రి జార్కిహోళి స్పష్టం చేశారు. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా) ఉల్లంఘనలు, విదేశాల్లో అక్రమ పెట్టుబడులు పెట్టారన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగింది. బుధవారం ఉదయం 6 గంటలకు బెంగళూరు, బెళగావి సహా మొత్తం 18 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు ప్రారంభిం చింది. మంత్రి కుటుంబ సభ్యులు, సన్నిహితుల ఇళ్లలో కూడా తనిఖీలు జరిగాయి. బెళగావిలోని మంత్రి నివాసంలో సుమారు రూ.3 కోట్ల నగదును, బెంగళూరులోని ఇంటి నుంచి కొన్ని కీలక పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది.

# ఢిల్లీలో దిగిన వ్లాదిమిర్ పుతిన్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. భారత పర్యటన ఆరంభమైంది. ఈ తెల్లవారు జామున ఆయన ఢిల్లీలో ల్యాండ్ అయ్యారు. మూడు రోజుల పాటు ఆయన పర్యటన కొనసాగనుంది. ఇందులో భాగంగా ఢిల్లీ వేదికగా జరుగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొంటారు. ఇది 18వ బ్రిక్స్ సమ్మిట్. ఈ సారి భారత్ దీనికి ఆతిథ్యాన్ని ఇస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక సమావేశాలకు హాజరవుతారు. ఈ సందర్భంగా పలు ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్ తో యుద్ధం ఆరంభమైన తర్వాత.. రష్యా వెలుపల ఏర్పాటైన బ్రిక్స్ సమ్మిట్ కు పుతిన్ స్వయంగా హాజరు కావడం ఇదే మొదటిసారి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. గతంలో బ్రిక్స్ భేటీలకు ఆయన వర్చువల్ గా హాజరయ్యారు. ఈ తెల్లవారు జామున ఢిల్లీ విమానాశ్రయంలో కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్.. ఆయనను సాదరంగా స్వాగతం పలికారు.ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తున్న అమెరికా నూతన టారిఫ్.. వంటి పరిస్థితుల మధ్య బ్రిక్స్ సమ్మిట్ భారత్ లో జరుగబోతోంది. తన పర్యటనలో మొదటి రోజు.. పుతిన్ తొలుత బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్ ప్లీనరీ





సమావేశానికి హాజరవుతారు. ఈ ఫోరమ్ ను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం ప్రధాని మోదీతో కలిసి రెండు దేశాల పరిశ్రమలు, వాణిజ్య మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక ఇన్నోప్రామ్ ను సందర్శిస్తారు.ఆ తర్వాత మోదీతో ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొంటారు. రక్షణ, ఆయిల్ కొనుగోళ్లు, టెక్నాలజీ బదలాయింపు, ఫార్మాసూటికల్స్ వంటి రంగాల బలోపేతం, పరస్పర అవగాహన ఒప్పందాలు.. వంటి అంశాలు ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. రెండు దేశాల ప్రజల మధ్య బంధాన్ని మరింత మెరుగుపరుచుకోవడం వంటి కీలక అంశాలపై చర్చిస్తారు.ఈ సదస్సులో పాల్గొనడానికి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో విచ్చేశారు. ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా అల్-సిసి, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, అబుదాబి క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ కూడా ఈ ఉన్నత స్థాయి చర్చల్లో పాల్గొనడానికి దిల్లీ చేరుకున్నారు.బ్రిక్స్ ప్రధాన భేటీ శనివారం ప్రారంభౌతుంది. భారత్ రూపొందించిన నూతన ప్రతిపాదనలు, రక్షణ, ఆర్థిక వ్యూహాలు, సాంస్కృతిక సంబంధాలపై ఇందులో చర్చించనున్నారు. అంతర్జాతీయ, ప్రాంతీయ సవాళ్లను ఎదుర్కోవడానికి అవసరమైన ఉమ్మడి వ్యూహాల రూపకల్పన, సరికొత్త సుస్థిర ఆర్థిక విధానాలపై అగ్రదేశాల నేతలు తమ ఆలోచనలను వేదికపై పంచుకుంటారు. అనంతరం ఉమ్మడి తీర్మానాన్ని ఆమోదిస్తారు.

## ఎల్లుండే ఏడేళ్ల నిరీక్షణకు తెర..

### మోదీ, జిన్‌పింగ్ బిగ్ భేటీ!



ఏడేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత్, చైనా అగ్రనేతల మధ్య మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదిక సిద్ధమైంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో కోలాహలంగా ప్రారంభం కానున్న 'బ్రిక్స్' శిఖ రాగ్ర సదస్సు వేళ ప్రపంచం దృష్టిని ఆకర్షించే కీలక భేటీ జరగనుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సెప్టెంబర్ 12న ప్రత్యేకంగా సమావేశమై ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. 2020 తూర్పు లడఖ్ సరిహద్దు ఉద్రిక్తతల తర్వాత ఇరు దేశాల సంబంధాలు క్షీణించిన నేపథ్యంలో, ఏడేళ్ల తర్వాత షీ జిన్‌పింగ్ భారత గడ్డపై అడుగుపెడుతుండటం దౌత్య వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ అత్యున్నత స్థాయి సమావేశానికి ముందే ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు ముమ్మరంగా సాగాయి. రెండు దేశాల మధ్య సంబంధాలను పునరుద్ధరించే దిశగా భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఇటీవల చైనాలో పర్యటించి ఉన్నత స్థాయి చర్చలు జరిపారు. అలాగే సరిహద్దు వ్యవహారాల సమన్వయ యంత్రాంగం, ప్రత్యేక ప్రతినిధుల బృందం కూడా వరుస భేటీలు నిర్వహించి ఈ కీలక భేటీకి పునాది వేశాయి. ఇటీవల బిష్కెక్‌లో జరిగిన ఎస్‌సీఓ సదస్సులో మోదీ, జిన్‌పింగ్ కరచాలనం చేసుకున్నప్పటికీ ప్రత్యేక భేటీ జరగలేదు. దీంతో ఈ ఢిల్లీ భేటీపైనే అందరి కళ్ళు నెలకొన్నాయి. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో ఢిల్లీలోని ప్రఖ్యాత 'భారత్ మంటపం' వేదికగా 2026 బ్రిక్స్ సదస్సు జరగనుంది. సభ్య దేశాల అధినేతలు, అంతర్జాతీయ ప్రతినిధుల రాకతో రాజధాని నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. శతాబ్దం క్రితం బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనాలతో ప్రారంభమైన ఈ కూటమి, నేడు ప్రపంచ ఆర్థిక, రాజకీయ గమనాన్ని నిర్దేశించే స్థాయికి ఎదిగింది.

# మరోసారి యుద్ధం ఎఫెక్ట్

### భారత్ లో పెట్రోల్, డీజిల్ రేట్లు పెంపు..?

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు ఏమాత్రం తగ్గడం లేదు. ఇరాన్- అమెరికా మధ్య యుద్ధం కొనసాగుతూనే ఉంది. ప్రపంచ దేశాల వాణిజ్యానికి కీలకమైన హార్మూజ్ జలసంధిపై ఆంక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా మరోసారి చమురు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. కొద్ది రోజులుగా స్థిరంగా ఉన్న చమురు ధరల్లో ఇటీవలి కాలంలో భారీ మార్పు వచ్చింది. ప్రస్తుతం ఒక్కో బ్యారెల్ చమురు ధర 105 డాలర్లకు పైమాటే అని తెలుస్తోంది. దాంతో ప్రపంచవ్యాప్తంగా చమురు దిగుమతిపై ఆధార పడిన దేశాలు ఇప్పుడు తీవ్ర ఒత్తిడిలో ఉన్నాయి. భారత్ కూడా ఆ దేశాల లిస్టులో ఉండటం ఆందోళన కలిగిస్తోంది. భారత్ తన చమురు దిగుమతుల్లో 45 శాతం నుంచి 60 శాతం వరకు హార్మూజ్ జలసంధి గుండానే పొందుతోంది. సౌదీ అరేబియా, ఇరాక్, యూఏఈ, కువైట్ దేశాల నుంచి భారత్ అత్యధికంగా చమురును దిగుమతి చేసుకుంటోంది. రష్యా నుంచి కూడా ఇటీవలి కాలంలో గణనీయంగా చమురును దిగుమతి చేసుకుంటోంది భారత్. అయితే తాజాగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగిన నేపథ్యంలో ఆ ధరల ప్రభావం పేద, మధ్య తరగతి దేశాలతోపాటు భారత్ లాంటి అధికంగా చమురు దిగుమతి చేసుకునే దేశాలపైనా పడింది. దాంతో భారత్ లో రానున్న రోజుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ప్రపంచ



వాణిజ్యానికి కీలకమైన హార్మూజ్ జలసంధి ఇప్పుడు ఇరాన్- అమెరికా నియంత్రణలో మగ్గుతోంది. హార్మూజ్ జలసంధిపై పెత్తనం కోసం ఇరు దేశాలు తీవ్ర స్థాయిలో ఘర్షణలకు





దిగుతున్నాయి. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓ అడుగు ముందుకేసి మరీ హార్మూజ్ జలసంధిని ట్రంప్ జలసంధి అని పేర్కొన్నారు. అంతేకాక హార్మూజ్ ను అమెరికా భూభాగంలో ఉన్నట్లు మ్యాప్ కూడా విడుదల చేశారు. అటు ఇరాన్ మాత్రం హార్మూజ్ జలసంధి తమ ఆధీనంలోనే ఉందని నొక్కి చెబుతోంది. ఈ నేపథ్యంలోనే ఈ జలసంధి గుండా ప్రపంచ దేశాలకు రవాణా కావాల్సిన చమురు నౌకలు సందిగ్ధంలో పడ్డాయి. ఆంక్షల కారణంగా రవాణా క్లిష్ట తరంగా మారుతోంది. ఇదిలాఉంటే ఇటీవల మే లో భారత్ లో పెట్రోల్, డీజిల్ ధరలు ఏ రేంజ్ లో పెరిగాయో తెలిసిందే. ఇరాన్- అమెరికా యుద్ధం పీక్స్ లో ఉన్నప్పుడు భారత్ లో ఏకంగా నాలుగు సార్లు పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. ఈ నేపథ్యంలో మరోసారి భారత్ లో భారీగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. అయితే భారత్ వద్ద తగినన్ని చమురు నిల్వలు ఉన్నాయని ధరలు పెరిగే అవకాశం లేదని కొందరు అధికారులు స్పష్టం చేస్తున్నారు. అంతేకాక చమురు దిగుమతి విషయంలో భారత్ ఒక్క దేశంతో కాకుండా అనేక దేశాలతో బిజినెస్ చేస్తోందని అందువల్ల భారత్ పై పెద్దగా ప్రభావం ఉండదని అంచనా వేస్తున్నారు. ఇక సెప్టెంబర్ 10 నాటికి భారత్ లో లీటర్ పెట్రోల్ ధర రూ. 115 గా ఉంది. అలాగే లీటర్ డీజిల్ ధర రూ. 103 గా ఉంది. ఈ లెక్కన అంతర్జాతీయంగా బ్యారెల్ ధరలు పెరిగినా ప్రస్తుతం రిటైల్ మార్కెట్ లో ధరలు స్థిరంగానే ఉన్నట్లు తెలుస్తోంది.

# పొలిటికల్ ఫ్యూచర్‌పై కొండా సురేఖ దంపతుల మౌనం



### అప్పటివరకు అజ్ఞాతం!

ఇటీవల మంత్రిగా బర్తరఫ్ చేయబడిన కొండా సురేఖ పొలిటికల్ ఫ్యూచర్ ఏంటి? ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ కొండా సురేఖ ఎందుకు మౌనంగా ఉన్నారు? ఆమె ఏం చేయబోతున్నారు? కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని చెప్పిన కొండ సురేఖ కాంగ్రెస్ పార్టీలోనే ఉంటారా లేక వేరే పార్టీ తీర్థం పుచ్చుకుంటారా? కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొండ క్యాడర్ కొండా కపుల్ నిర్ణయం ఏమీ తెలియక గందరగోళంలో ఉన్నారు. క్యాడర్లో సురేఖ పొలిటికల్ ఫ్యూచర్ పైన ఆందోళన కొనసాగుతున్న వేళ కొండా సురేఖ దంపతులు మౌనం వహించారు. ప్రస్తుతం కొండా కపుల్ అజ్ఞాతంలో ఉన్నారు. ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులు ముగిసే వరకు కొండా దంపతులు అజ్ఞాతంలో ఉంటారు. ఇది చాలాకాలంగా కొండా ఫ్యామిలీకి ఉన్న ఆనవాయితీ. వినాయక చవితి నవరాత్రులను తమకు సంబంధించిన ఏ పనులు చేయటానికి, ఎవరితోనూ మాట్లాడటానికి కొండా దంపతులు ఆసక్తి చూపించరు. వీరికి ప్రతీ సంవత్సరం ఇదొక సెంటిమెంట్. దీంతో ప్రస్తుతం ఆమె పొలిటికల్ గా ముందుకు వెళ్ళే ఎలాంటి ప్లాన్ పై దృష్టి పెట్టటం లేదు. ఎవరితోనూ చర్చలు జరపటం లేదు. సైలెంట్ గా అజ్ఞాతంలో ఉండిపోయారు. మంత్రి పదవి నుండి బర్తరఫ్ తర్వాత రీసెంట్ గా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కొండా సురేఖ ఆ తర్వాత అజ్ఞాతంలోకి వెళ్ళారు. దీంతో వరంగల్ తూర్పులో, జిల్లాలో కొండా వర్గం ఆందోళనలో ఉంది. ఆమె పొలిటికల్ ఫ్యూచర్ కు సంబంధించి ఏం చేయబోతున్నారు అన్న చర్చ సాగుతుంది. కొండా దంపతులు ఏ నిర్ణయం తీసుకున్నా ఇప్పట్లో తీసుకునే అవకాశం లేదని తెలుస్తోంది. వినాయక నవరాత్రులు ముగిసే దాకా అజ్ఞాతంలో ఉండే ఈ కపుల్ వినాయక నవరాత్రుల తర్వాతే తమ రాజకీయ ప్రస్తానంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే వరంగల్ తూర్పులో చాలా మంది కాంగ్రెస్ నాయకులతో టచ్ లోకి వెళున్న బస్వరాజు సారయ్య కొండా వర్గాన్ని తమతో పాటు కాంగ్రెస్ కోసం కలిసి సాగాలని ఆహ్వానిస్తున్నారు. మంత్రి గానే కాదు రాజకీయంగా కొండా సురేఖ పొలిటికల్ కెరీర్ క్లోజ్ అయిందని చెప్తున్నారు. దీంతో కొందరు సారయ్య పంచన చేరుతుంటే, మరికొందరు ఏ నిర్ణయం తీసుకోవాలో అర్థం కాక గందరగోళంలో ఉన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. 9 మంది మృతి..

# మరో ముగ్గురికి సీరియస్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 :** మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఓ ట్రక్కు- ప్యాసింజర్ వ్యాన్ ఎదురెదురుగా వచ్చి ఢీ కొట్టిన ఘటనలో 9 మంది మృతి చెందారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. నాందేడ్-భోకర్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. సీతాఖంది ఘాట్ వద్ద రాత్రి 8 గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు. టాటా మ్యాజిక్ వ్యాన్ నాందేడ్ నుంచి భోకర్ కు వెళ్తుండగా అటు నుంచి ఎదురుగా వస్తున్న ట్రక్ ను ప్రమాదవశాత్తూ ఢీ కొట్టింది. దాంతో ఘోర ప్రమాదం జరిగింది. ఘటన జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన అక్కడకు చేరుకుని గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించారు. వ్యాన్ లో ఇరుక్కుపోయిన మృత దేహాలను వెలికి తీశారు. అలాగే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని నుజ్జు నుజ్జు అయిన వ్యాన్ నుంచి మృత దేహాలను వెలికి తీసేందుకు తీవ్రంగా శ్రమించారు. వారికి స్థానికులు సాయపడ్డారు. ఘటన సమయంలో వ్యాన్ లో 12 మంది ప్రయాణికులు ఉండగా.. 9 మంది ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి ఎమర్జెన్సీ ట్రీట్ మెంట్ కోసం తరలించామని వారి పరిస్థితి సీరియస్ గా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. మరోవైపు వ్యాన్ లోని ప్రయాణీకులందరూ స్థానికులేనని ప్రాథమికంగా నిర్ధారించినట్లు పోలీసులు స్పష్టం చేశారు. ఇక ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

# హైదరాబాద్ కు దగ్గరలో అద్దిరిపోయే టూరిస్ట్ స్పాట్స్..

**హైదరాబాద్, సెప్టెంబర్ 10:** హైదరాబాద్ నగరంలో జాబ్ చేస్తున్నవారు ఎక్కువగా వెయిట్ చేసేది వీకెండ్ కోసమే. అలాంటి వారు వీకెండ్ లో ఇలా వెళ్లి అలా వచ్చే విధంగా నగరానికి దగ్గరలోనే పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. రెండు రోజుల్లో ఈ ప్రాంతాల్ని ఎంచక్కా చుట్టేయొచ్చు. ఫ్రెండ్స్, ఫ్యామిలీస్ తో వెళ్లి చిల్ అవ్వడానికి హైదరాబాద్ కు దగ్గరలోనే బెస్ట్ టూరిస్టు స్పాట్స్ ఉన్నాయని మీకు తెలుసా..? అలా వీకెండ్ లో సరదాగా కారులో వెళ్లి ఫుల్ హ్యాపీ మూడ్ లో ప్రకృతిని ఆస్వాదిస్తూ వీకెండ్ ట్రిప్ ను బాగా ఎంజాయ్ చేయాలనుకునేవారికి ఇది బెస్ట్ ఆప్షన్. హైదరాబాద్ కు దగ్గరలోనే అనంతగిరి హిల్స్, భువనగిరి కోట, పోచారం డ్యామ్, వైల్డ్ లైఫ్ శాంక్చురీ, రాచకొండ కోట, మల్లెల తీర్థం ఇలా అనేక ప్రాంతాలు పర్యటకుల్ని కనువిందు చేస్తుంటాయి. అనంతగిరి హిల్స్ కు హైదరాబాద్ వాసులు నిత్యం క్యూ కడుతుంటారు. వారమంతా పని చేసి ఆ ఒత్తిడిని దూరం చేసుకోవడానికి ఎక్కువగా అనంతగిరి హిల్స్ నే సందర్శిస్తుంటారు. అనంతగిరి హిల్స్ లో ప్రకృతి అందాలను చూడటం, ట్రెక్కింగ్ చేయడానికి ఎక్కువగా



ఆసక్తి చూపుతుంటారు. హైదరాబాద్ కు కేవలం 70 కిలోమీటర్ల దూరంలోనే ఉన్న అనంతగిరికి వెళ్తే సహజసిద్ధ ప్రకృతిని ఆస్వాదించవచ్చు. అందమైన లోకేషన్స్ తో పాటు పాటు ట్రెక్కింగ్, సైక్లింగ్, రొమాంటిక్ లేదా అడ్వెంచర్ సీన్స్ కు అనంతగిరి కొండలు ప్రాంతం అనుకూలంగా ఉంటుంది. ఇక భువనగిరి కోట గురించి తెలుసా..? ఈ కోటకు ఎంతో చరిత్ర ఉంది. అప్పటి కాలంలో శత్రువుల నుంచి రక్షణ పొందేందుకు బలీయమైన రాతితో సున్నితమైన బురుజుల శ్రేణులతో భువనగిరి కోటను నిర్మించారు. కోటపై చిన్న చిన్న గూళ్లు, శిల్పాలు, పుష్పగుచ్చాలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ చారిత్రక కోట హైదరాబాద్ కు దగ్గరలోని భువనగిరిలో ఉంది. అలాగే వీకెండ్ ను ప్రకృతి మధ్య గడపాలని అనుకునేవారికి మల్లెల తీర్థం మంచి ఆప్షన్ అని చెప్పొచ్చు. నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న ఈ జలపాతం రెయినీ సీజన్ లో మరింత ఆకర్షణగా నిలుస్తోంది. హైదరాబాద్ కు సుమారు 165 కిలోమీటర్ల దూరంలో ఈ మల్లెల తీర్థం జలపాతం ఉంది. పోచారం వైల్డ్ లైఫ్ శాంక్చురీ.. తెలంగాణలోని మెదక్, కామారెడ్డి జిల్లాల సరిహద్దులో విస్తరించి ఉంది. పర్యటకులు, ప్రకృతి ప్రేమికులకు ఇది బెస్ట్ వీకెండ్ టూరిస్ట్ స్పాట్ గా నిలుస్తోంది. ఇక్కడి వన్యప్రాణులు, పక్షులు, 4.5 కిలోమీటర్ల జంగిల్ ట్రెక్కింగ్, నిజాం కాలంనాటి గెస్ట్ హౌజ్, వన విజ్ఞాన కేంద్రం తదితర ప్రాంతాలు పర్యాటకుల్ని అబ్బురపరుస్తుంటాయి.

# వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించాలి



**-అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలి..**

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

గణేష్ నవరాత్రి ఉత్సవాలను వైభవంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్పీ మహేష్ బి. గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతో పాటు గ్రామ పంచాయతీల పరిధిలో నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్లు, జేసీబీలు, విద్యుత్ దీపాలు, నీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మండపాల వారీగా పారిశుధ్య సిబ్బందిని నియమించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని, ప్రతి మండపం వద్ద డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు స్టీల్ గ్లాసులతో తాగునీరు అందించాలని అన్నారు .

నిమజ్జనం సందర్భంగా విద్యుత్ తీగల వల్ల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎన్‌పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, మండపాల నిర్వాహకులు తమ వివరాలను విద్యుత్ శాఖ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని అన్నారు .

నిమజ్జన ప్రాంతాల్లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో జాలర్లను అందుబాటులో ఉంచాలని, వైద్య ఆరోగ్యశాఖ 24 గంటలూ అంబులెన్సులు, మందులు, ప్రథమ చికిత్స కిట్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. సిరిసిల్ల జీజీహెచ్, వేములవాడ ఏరియా ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బంది, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు సమన్వయంతో భద్రతా ఏర్పాట్లు చేయాలని, రవాణాశాఖ నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.విగ్రహాలు తరలించే రహదారులకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో బారికేడింగ్, లైటింగ్, క్రేన్లను ముందుగానే సిద్ధం చేయాలని,నిమజ్జనం అనంతరం రెండు, మూడు రోజుల పాటు వార్డులు, గ్రామ పంచాయతీల పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

సిరిసిల్ల, వేములవాడ డివిజన్లతో పాటు మండలాల పరిధిలో ఆర్డీవోలు, తహసీల్దార్లు వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి, నవరాత్రుల ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు చేపట్టాల్సిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు.

మండపాల వివరాలు పోలీస్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి

-ఎస్పీ మహేష్ బి. గితె

గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా తమ వివరాలను పోలీస్ శాఖ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని ఎస్పీ మహేష్ బి. గితె సూచించారు. నిమజ్జనం రోజున నిర్ణీత సమయానికి విగ్రహాలను తరలించాలని కోరారు. ప్రతి మండపం వద్ద ప్లాస్టిక్ డ్రమ్‌లలో నీరు, ఇసుకను సిద్ధంగా ఉంచాలని సూచించారు. మహిళల రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఆర్డీవోలు శ్రీధర్‌బాబు, కేఎస్‌బీ కుమారి, డీఎస్పీలు నాగేంద్రాచారి, శ్రీనివాసులు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి హిమశ్రీ, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, ఈఈ పీఆర్ సుదర్శన్‌రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారి దయాకర్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు

**-2.40 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు సన్నాహాలు.. 236 కేంద్రాల ఏర్పాటు**

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

ఖరీఫ్ సీజన్ 2026–27లో ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళికాబద్ధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం జిల్లాలో సుమారు 2.40 లక్షల మెట్రిక్ టన్నుల సన్న, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇందుకోసం ఐకేపీ ఆధ్వర్యంలో 136, పీఏసీఎస్ 96, డీసీఎంఎస్ 1, మెప్మా ఆధ్వర్యంలో 7 కలిపి మొత్తం 236 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అక్టోబర్ చివరి వారం నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నట్లు తెలిపారు.కొనుగోళ్లకు అవసరమైన రవాణా వాహనాలను కాంట్రాక్టర్లు ఒప్పందం ప్రకారం అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని, అన్ని వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. ధాన్యం నిల్వ, రవాణాకు అవసరమైన గన్ని సంచుల లభ్యతపై కూడా సమీక్షించారు. జిల్లాలో ప్రస్తుతం 10,83,500 కొత్త గన్ని సంచులు, 2,60,000 పాత గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొనుగోళ్ల అవసరానికి అనుగుణంగా అదనపు గన్ని సంచులను సమకూర్చుకోవాలని సూచించారు.అలాగే జిల్లాలో 4,335 టార్పాలిన్లు, 2 ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు, 270 గ్రైన్ కాలిపర్స్, 333 తేమ యంత్రాలు, 630 ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు, 270 హస్క్ రిమూవర్లు, 2 డ్రైయర్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్‌బాబు, కే.ఎస్.బీ. కుమారి, డీసీఎస్ఓ బుచ్చిబాబు, డీఎం గోపాల్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, మార్క్‌ఫెడ్ అధికారి హబీబ్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్ ఎత్తివేయాలి

**-రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతుండు..**

**-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని బీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య డిమాండ్ చేశారు. గురువారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తోట ఆగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దౌర్జన్యపూరితంగా వ్యవహరిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. న్యాయస్థానాలు జోక్యం చేసుకుని ఎమ్మెల్యేల సస్పెన్షన్ ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ నివాసంపై కాంగ్రెస్ శ్రేణులతో దాడులకు ఉసిగొల్పడం దారుణమని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన చరిత్ర రేవంత్‌రెడ్డిదేనని అన్నారు . 14 ఏళ్ల పాటు రాజీలేని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. కేసీఆర్, కేటీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు, దూషణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని అన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు గూడూరు ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందన్నారు. సెప్టెంబర్ 1 నుంచి వారం రోజుల పాటు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరసన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రేవంత్‌రెడ్డి పాలన తమకు వద్దనే నిర్ణయానికి ప్రజలు వచ్చారని పేర్కొన్నారు. ఈ వ్యతిరేకతను జీర్ణించుకోలేక ప్రభుత్వం దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతోందని ఆరోపించారు. అసెంబ్లీ ఎదుట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులతో దాడులు చేయడం సరికాదన్నారు. వెంటనే ఎమ్మెల్యేల సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, బొల్లి రామ్మోహన్, మీసరగండ్ల అనిల్‌కుమార్, కుంబాల మల్లారెడ్డి, రాజు, మ్యాన రవి, బాలమల్లు, సాయికుమార్, కందుకూరి రామాగౌడ్, అనిల్‌గౌడ్, మొగిలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.






# కరెంటు కోతలపై మల్లారెడ్డిపేట రైతుల ఆగ్రహం

**-లింగన్నపేట సబ్‌స్టేషన్ వద్ద ప్రధాన రహదారిపై ధర్నా**

బలగం టీవీ,గంభీరావుపేట:

కరెంటు కోతలు, లోవోల్టేజీ సమస్యలతో గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం లింగన్నపేట సబ్‌స్టేషన్ సమీపంలోని కామారెడ్డి–సిద్దిపేట ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.

కరెంటు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని, లోవోల్టేజీ కారణంగా వ్యవసాయ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని వాపోయారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

సమాచారం అందుకున్న స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడి వారిని శాంతింపజేశారు. డి ఈ తో ఫోన్లో మాట్లాడించగా రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

అనంతరం ఏఈ ఆనంద్ రాగా, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇక్కడ గాండ్ల రాజాం, సందీప్ రెడ్డి, మెతుకు రాజు, పత్తేం ఆంజినేయులు, కొండం ఎల్లం, గుమ్మడి భిక్షపతి, మేకల నారాయణ, పాతూరి బాల్ రెడ్డి,మంద రవీందర్, శాదల రామచంద్రం, బండ దేవరాజు, రాజి రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రమేష్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం..




**-ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి..**

**-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు శనిగారపు రజనీకాంత్**

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తిగా విఫలమైందని,ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడంతో పాటు రాష్ట్రానికి పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు శనిగారపు రజనీకాంత్ డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో రజనీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని, ఆ హామీని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు విడుదల కాకపోవడంతో ప్రైవేట్ కళాశాలల్లో సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు మెరుగుపరచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. జిల్లాలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని, జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులు, అధ్యాపకులు జీవోకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం సమస్య పరిష్కరించకుండా కఠిన చర్యలకు ప్రయత్నించడం సరికాదన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటీకరణ వైపు తీసుకెళ్లే ప్రయత్నాలను ఎస్ఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన పోరాట స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యావ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, జిల్లా కమిటీ సభ్యులు కడారి శివ, ముభారక్, రషీద్, సృజన్, శ్రీతన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థుల ఉద్యమాన్ని అరెస్టులతో అణచలేరు

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల

విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవిగౌడ్, సబ్బ హరీష్ తీవ్రంగా ఖండించారు. గురువారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తారనే సమాచారంతో పోలీసులు పలువురు బీఆర్ఎస్వీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా కంచర్ల రవిగౌడ్, సబ్బ హరీష్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తున్న నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు . ఎన్ని అరెస్టులు, నిర్బంధాలు చేసినా తాము భయపడేది లేదని, విద్యార్థుల ఉద్యమాన్ని అణచివేయడం ఎవరి వల్లా కాదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కుల కోసం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ముందస్తుగా అరెస్టయిన వారిలో షేక్ సికిందర్, చోటు, మట్ట శ్రీనివాస్, ఎస్.కె. అప్రోచ్, శ్రీనివాస్, అరవింద్ ఉన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం..

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో రజాకార్ల దోపిడీ, దౌర్జన్యాలను ఎదిరించి హక్కుల కోసం పోరాడిన చాకలి (చిట్యాల) ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి అన్నారు.

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా గురువారం సిరిసిల్ల రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో జిందం కళా చక్రపాణి పాల్గొని, ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల నుంచి ఎదిగిన ఐలమ్మ అన్యాయాన్ని, అణచివేతను ధైర్యంగా ఎదుర్కొని ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప తెలంగాణ సాయుధ పోరాట యోధురాలని కొనియాడారు.

ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాటం సమాజంలోని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తుందని, ఆమె ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల రజక సంఘం అధ్యక్షుడు దండు శ్రీనివాస్, నెహ్రూనగర్ రజక సంఘం అధ్యక్షుడు మారుపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కాసర్ల మహేందర్, సీహెచ్ బాలరాజు, దండు ఎల్లయ్య, వేములవాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# తెలంగాణ పోరాటానికి ఐలమ్మ ధైర్యమే స్ఫూర్తి

**-వేములవాడలో వీరవనితకు బీఆర్ఎస్ నాయకుల ఘన నివాళి**

బలగం టీవీ, వేములవాడ

తెలంగాణ రైతాంగ పోరాటంలో అన్యాయానికి, అణచివేతకు ఎదురొడ్డి నిలిచిన వీరవనిత చిట్యాల ఐలమ్మ ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి ఏనుగు మనోహర్‌రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఏనుగు మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. భూమి, భుక్తి, హక్కుల కోసం ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. నాటి భూస్వామ్య దోపిడీ, అణచివేతకు భయపడకుండా ఎదురు నిలిచి పోరాడిన ఐలమ్మ ధైర్యం ఎంతోమందిలో పోరాట స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని అన్నారు.బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా శక్తికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని నాయకులు అన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలో అన్యాయంపై ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోస్కుల రవి, ఏస తిరుపతి, గడ్డం హన్మాండ్లు, మ్యాకల శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, తంపుల సుమన్, వాసాల శ్రీనివాస్, రాజు, అంజయ్య, దేవయ్య, నర్సయ్య, ఆంజనేయులు, పెద్ది రాజు, గోపు మధు, ప్రేమ్‌చారి, రాకేష్, రాము గౌడ్, విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడితో పర్యావరణ పరిరక్షణ

**-పీఓపీ విగ్రహాలకు స్వస్తి పలకాలి..**

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:



పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి గణేష్ నవరాత్రి ఉత్సవాలను పర్యావరణహితంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గురువారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి. గితె ప్రారంభించారు. అనంతరం గణేష్ ఉత్సవాలపై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లాలో ప్రజలకు 2 వేల మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ)తో తయారైన విగ్రహాల వల్ల పర్యావరణానికి, జలవనరులకు కలిగే నష్టాన్ని నివారించేందుకు మట్టి విగ్రహాలను వినియోగించాలని కోరారు. ప్రకృతి, నీటి వనరులను పరిరక్షిస్తూ భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని అన్నారు .

పర్యావరణహిత గణేష్ ఉత్సవాల నిర్వహణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులు, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఏఈఈ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# మనోధైర్యంతో ముందుకు సాగాలి..



**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

మానసిక ఒత్తిడి, మానసిక సమస్యలతో బాధపడేవారు మనోధైర్యంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో టోల్ ఫ్రీ నెంబర్ 14416 పోస్టర్లు కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఎంహెచ్ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్ తో కలిసి గురువారం ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ర్యాలీలు నిర్వహించి ఆత్మ హత్యల నివారణ గురించి అవగాహన కల్పించాలని, యువత, విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.మానసిక సమస్యలకు చికిత్స తీసుకునే కంటే వీటిని దాచి పెట్టేందుకు చాలా మంది ప్రయత్నిస్తారని, ఈ సమస్యపై మాట్లాడేందుకు చాలా మంది ఇష్టపడరని అన్నారు .

జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రుల్లో మానసిక కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని, చికిత్స పూర్తిగా ఉచితముగా అందిస్తామని, వారియొక్క వివరాలు గోప్యముగా ఉంటాయని అన్నారు. ఆత్మహత్యలను అడ్డుకోవడంలో టెలీమానాస్ (టోల్ ఫ్రీ నెంబర్ 14416) 24X7 సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సేవలను ప్రజలు వియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్యుల సూచన మేరకు సూచించిన మోతాదులో మందులు వాడితే ఆత్మ హత్యలు నివారించ బడుతాయని అన్నారు, సమాజం, చుట్టూ ప్రక్కల వారు ఆత్మ న్యూనత భావనతో ఉన్న వారికి చేయూత ఇవ్వాలని, అవగాహనతో మెలగాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో డాక్టర్ నయీమా జహా, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

**తహసీల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి**

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట



సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డిపేట మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఈ వినతిపత్రాన్ని సమర్పించారు.

ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించుకునేలా హైదరాబాద్‌లో భారీ 'స్టాట్యూ ఆఫ్ లిబరేషన్–తెలంగాణ' ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్‌లో తెలంగాణ విమోచన మ్యూజియం ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి జిల్లా కేంద్రంలో తెలంగాణ విమోచన స్ఫూర్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ విమోచన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పొందుపరచాలని, విమోచన పోరాటంలో పాల్గొన్న అజ్ఞాత వీరుల అధికారిక జాబితాను రూపొందించాలని వారు కోరారు. అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేసేలా సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కృష్ణహరి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చందుపట్ల లక్ష్మారెడ్డి, ఎస్టీ మోర్చా నాయకుడు కిరణ్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, బందారపు లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, బాలకృష్ణ గౌడ్, బాలగౌడ్, రవిశంకర్, వంగల రాజిరెడ్డి, రంజిత్, గణేష్ నాయక్, రాజు నాయక్, రవి నాయక్, జవహర్, బాల్‌రెడ్డి, అంతర్పుల తిరుపతి, చరణ్ గౌడ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన ప్రెస్ క్లబ్ అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు



**పాత్రికేయుల ఐక్యతే లక్ష్యం.. జర్నలిస్టుల సంక్షేమం కోసం సమష్టి కృషి**

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పాత్రికేయుల ఐక్యత, సంక్షేమం, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజా సమస్యలను మరింత బలంగా ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లే లక్ష్యంతో నూతన ప్రెస్ క్లబ్ అడ్‌హాక్ కమిటీని గురువారం ఏర్పాటు చేశారు.

పాత్రికేయ వృత్తి ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైనదని, ప్రజలకు–ప్రభుత్వానికి మధ్య వారధిగా మీడియా పనిచేస్తుందని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, ప్రజల సమస్యలు, అభివృద్ధి అంశాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ప్రెస్ క్లబ్ కేవలం ఒక సంస్థగా కాకుండా.. ప్రతి జర్నలిస్టుకు అండగా నిలిచే వేదికగా ఉండాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. పాత్రికేయుల మధ్య పరస్పర సహకారం, సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తూ వృత్తిపరమైన నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసేందుకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అలాగే జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ పరంగా అందాల్సిన సౌకర్యాలపై అవగాహన కల్పించడం, అత్యవసర పరిస్థితుల్లో జర్నలిస్టులకు అండగా నిలవడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.

నూతన అడ్‌హాక్ కమిటీ గౌరవ అధ్యక్షులు:బండారి బాల్ రెడ్డి,కాసు శ్రీనివాసరాజు

అధ్యక్షుడు: బుగ్గ కృష్ణమూర్తి పంతులు

ఉపాధ్యక్షులు: కులేరి కిషోర్ కుమార్, దుర్గం విజయ్ బాబు, పెంటం శ్రీనివాస్

ప్రధాన కార్యదర్శి: ఒగ్గు బాలరాజు యాదవ్

కార్యదర్శులు:లతీఫ్, లక్ష్మీనారాయణ

సంయుక్త కార్యదర్శులు: కులేరి దీప్తి కుమార్, జగదీష్

కోశాధికారి: శ్రీరామోజు శేఖర్

గౌరవ సలహాదారులు: ఎదురుగట్ల ముత్తయ్య, తిరుపతి, శ్రీరామోజు ప్రవీణ్, సురేష్, యాదవ్, కందుకూరి రవి

కార్యవర్గ సభ్యులు: పద్మా రెడ్డి, షరీఫ్, చేపూరి నాగరాజ్, బత్తిని శ్రీధర్ గౌడ్, చింతకింది శ్రీనివాస్, ఒగ్గు మహేష్ చంద్ర

పాత్రికేయుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

నూతన కమిటీ ఏర్పాటుతో స్థానికంగా పనిచేస్తున్న పాత్రికేయులకు మరింత సమన్వయంతో పనిచేసే అవకాశం ఏర్పడిందని సభ్యులు తెలిపారు. జర్నలిస్టులపై ఒత్తిళ్లు, వృత్తిపరమైన ఇబ్బందులు, సంక్షేమ సమస్యలు, గుర్తింపు మరియు భద్రతకు సంబంధించిన అంశాలపై అవసరమైన సందర్భాల్లో సమష్టిగా స్పందిస్తామని పేర్కొన్నారు.

ప్రజల పక్షాన నిలబడి వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడంతో పాటు, సమాజ అభివృద్ధిలో మీడియా తన బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తించేలా ప్రెస్ క్లబ్‌ను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు.

నూతన కమిటీ సభ్యులకు పలువురు పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ వర్గాల ప్రముఖులు అభినందనలు తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ మరింత బలోపేతమై, జర్నలిస్టుల సంక్షేమానికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ఒక బలమైన వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.



# హెల్త్ సబ్ సెంటర్ల పనులను వేగంగా పూర్తి చేయాలి

**-కలెక్టర్ గరిమ అగ్రవాల్**

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

పంచాయతీరాజ్ శాఖ, టీజీఎంఎస్ ఐడీసీ ఆధ్వర్యంలోహెల్త్ సబ్ సెంటర్స్ తుది దశ భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు ఎన్ హెచ్ ఎం, 15 ఆర్థిక సంఘం నిధులు ఇతర నిధులతో పంచాయతీరాజ్ శాఖ,టీజీఎంఎస్ ఐడీసీ ఆధ్వర్యంలో జిల్లాలో హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనుల పై జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో ఆయా శాఖల జిల్లా అధికారులతో గురువారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్ హెచ్ ఎం కింద 9 సబ్ సెంటర్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, 15వ ఆర్థిక సంఘం కింద నిధులతో చేపట్టిన ఒక సబ్ సెంటర్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని, పై నిధులతో చేపట్టిన ఆరు భవనాల పనులు తుది దశలో ఉన్నాయని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. తుది దశలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనులను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా భవనాల్లో నీటి, విద్యుత్, టాయిలెట్ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు. నిర్మాణ పనులను గడువులోగా పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు పనుల పురోగతిని ఆయా శాఖల జిల్లా అధికారులు సమీక్షించాలని, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ

సమావేశంలో పంచాయతీ రాజ్ శాఖ ఈఈ సుదర్శన్ రెడ్డి, టీజీఎంఎస్ ఐడీసీ ఈఈ విశ్వప్రసాద్, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా బీపేట రాజ్‌కుమార్

**నూతన కార్యవరానికి ఘన సన్మానం.**

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్ అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా బీపేట రాజ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా అంతేర్పుల దేవరాజు, క్యాషియర్‌గా మస్కూరి సంసోన్, రైటర్‌గా ఎనగందుల మారుతి, అంగూరి ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల సెంట్రింగ్ నరసయ్య, కార్యదర్శులుగా ఊసి మోసి, ఏర్పుల రాయరాం దేవయ్య ఎన్నికయ్యారు.

కార్యవర్గ సభ్యులుగా ఎలగందుల పోచయ్య, అందే వీరయ్య, అందే రాములు, ఊసి బాలేశ్లు, అంతర్పుల లక్ష్మణ్, అంతర్పుల దుర్గయ్య, బాయికాడి నరసయ్య, బక్కి రవి, మస్కూరి శ్రీనివాస్, అంగూరి ఆనందం, ఏర్పుల బ్యాంకు రాజయ్య, సనుగుల పద్మయ్య, జేరిపోతుల రాములు, జల్లి శంకర్ తదితరులను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అలాగే మాజీ అధ్యక్షుడు అంతేర్పుల ఎల్లయ్య, మాజీ ఉపాధ్యక్షుడు ఏర్పుల హనుమయ్యలను కూడా ఘనంగా సత్కరించారు. సంఘం నూతన కార్యవర్గం అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేస్తూ, సంఘ సభ్యుల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు, అంబేద్కర్ సంఘం కుల పెద్దలు, యూత్ సభ్యులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ట్రెండింగ్‌లో 'ఆది' లుక్ అదుర్స్..

**80వ దశకం జ్ఞాపకాల్లో వేములవాడ ఎమ్మెల్యే...**

బలగం టీవీ, వేములవాడ:

తెలంగాణ ప్రభుత్వ విప్, వేములవాడ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న '80s రెట్రో ట్రెండ్' (#80s trend) లో భాగమయ్యారు. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలలో 1980ల నాటి పాత జ్ఞాపకాలను, వింటేజ్ లుక్‌లను రీక్రియేట్ చేసే ట్రెండ్ బాగా నడుస్తోంది. ఇందులో భాగంగానే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలలో "Joining the 80's trend #80s" అంటూ నాటి కాలపు జ్ఞాపకాలను గుర్తుచేసేలా ఉన్న వింటేజ్ శైలి ఫోటోను పంచుకున్నారు.

ఆయన షేర్ చేసిన ఈ బ్లాక్ అండ్ వైట్/రెట్రో లుక్ ఫోటో నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. "ఆది లుక్ అదుర్స్" అంటూ ఆయన అభిమానులు, నియోజకవర్గ ప్రజలు ఈ పోస్టుపై కామెంట్లు పెడుతూ లైకులతో ట్రెండ్ చేస్తున్నారు. 1980ల నాటి యువత ఫ్యాషన్, హెయిర్ స్టైల్, గడ్డం శైలిని ప్రతిబింబించేలా ఉన్న ఈ ఫోటోతో ఆయన తన పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు



# జిల్లాస్థాయి యోగా పోటీల్లో ప్రతిభకు రాష్ట్ర స్థాయి ఎంపిక

**అండర్-8 నుంచి 21 వరకు బాలబాలికల పోటీలు**

బలగం టీవీ, పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగా పోటీలు గురువారం గోదావరిఖని శ్రీరామ విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో అట్టహాసంగా నిర్వహించారు. అండర్-8 నుంచి 21 ఏళ్ల వరకు బాలబాలికలకు వేర్వేరు విభాగాల్లో పోటీలు నిర్వహించగా, జిల్లా నలుమూలల నుంచి సుమారు 60 మంది ఉత్సాహంగా పాల్గొని యోగా విన్యాసాలను ప్రదర్శించారు.

వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 12, 13 తేదీల్లో కరీంనగర్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలను జిల్లా యోగా కార్యదర్శి సూర్యదేవర జ్యోతి సమన్వయం చేయగా, న్యాయ నిర్ణేతలుగా ఏ.విజయకుమార్, హసీనా బేగం వ్యవహరించారు.

విద్యార్థుల్లో యోగా పట్ల ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు సూర్యదేవర వెంకటేశ్వరరావు తెలిపారు. యోగా వల్ల మానసిక, శారీరక దారుఢ్యంతోపాటు మేధోశక్తి పెంపొందుతుందని, పిల్లలు చురుకుగా విద్యలో రాణించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యోగా అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




# భారత్-అఫ్గన్ తొలి టీ20 యథాతథం

## బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో వాయిదా ప్రతిపాదన.. తేదీ మార్పు లేదన్న డీడీసీఏ

బలగం టీవీ, హైదరాబాద్

భారత్, అఫ్గనిస్థాన్ మధ్య సెప్టెంబరు 13న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరగాల్సిన తొలి టీ20 మ్యాచ్ యథాతథంగా జరుగనుంది. బ్రిక్స్ సదస్సు నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల దృష్ట్యా మ్యాచ్‌ను వాయిదా వేయాలని ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు కోరినప్పటికీ.. ఢిల్లీ క్రికెట్ సంఘం (డీడీసీఏ) మ్యాచ్ తేదీలో ఎలాంటి మార్పు లేదని గురువారం స్పష్టం చేసింది.

డీడీసీఏతో ఢిల్లీ ట్రాఫిక్ పోలీసుల సమావేశం అనంతరం మ్యాచ్‌కు అవసరమైన భద్రత, ట్రాఫిక్ ఏర్పాట్లకు పూర్తి సహకారం అందిస్తామని పోలీసులు హామీ ఇచ్చినట్లు డీడీసీఏ తెలిపింది. దీంతో సెప్టెంబరు 13న ఆదివారం తొలి టీ20 జరగడం ఖాయమైంది.

25-35 వేల మంది ప్రేక్షకులు

సెప్టెంబరు 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో బ్రిక్స్ సదస్సు జరగనుంది. విదేశీ ప్రతినిధులు, వీవీఐపీల రాకపోకల నేపథ్యంలో భారీగా ట్రాఫిక్ నియంత్రణ, మార్గాల మళ్లింపు, రహదారుల క్లియరెన్స్, భద్రతా ఏర్పాట్లు అవసరమవుతాయని ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

అదే సమయంలో సెప్టెంబరు 13న జరగనున్న క్రికెట్ మ్యాచ్‌కు సుమారు 25 వేల నుంచి 35 వేల మంది ప్రేక్షకులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. సదస్సు బందోబస్తులో ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు పెద్ద సంఖ్యలో సిబ్బందిని మోహరించాల్సి ఉండటంతో మ్యాచ్ నిర్వహణకు ఇబ్బందులు తలెత్తవచ్చని తొలుత భావించారు. అందుకే సదస్సు పూర్తయిన తర్వాత మ్యాచ్‌ను నిర్వహించాలని డీడీసీఏను కోరారు.

అయితే ట్రాఫిక్ పోలీసులతో చర్చల అనంతరం అవసరమైన ఏర్పాట్లు చేస్తామని హామీ రావడంతో మ్యాచ్‌ను వాయిదా వేయాల్సిన అవసరం లేదని డీడీసీఏ స్పష్టం చేసింది. దీంతో ఆదివారం మ్యాచ్‌కు ఇప్పటికే టికెట్లు కొనుగోలు చేసిన అభిమానులు యథావిధిగా స్టేడియానికి వెళ్లవచ్చు.

మూడు మ్యాచ్‌లు ఢిల్లీలోనే

అఫ్గనిస్థాన్ ఆతిథ్యంలో జరుగుతున్న ఈ మూడు టీ20ల సిరీస్‌లో అన్ని మ్యాచ్‌లు న్యూఢిల్లీలోనే జరగనున్నాయి. తొలి మ్యాచ్ సెప్టెంబరు 13న, రెండో టీ20 సెప్టెంబరు 15న, మూడో మ్యాచ్ సెప్టెంబరు 17న అరుణ్ జైట్లీ స్టేడియంలోనే నిర్వహించనున్నారు.

ఇరు జట్లు చివరిసారిగా 2024 జనవరిలో ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో తలపడ్డాయి. జూన్ 2026లో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను కూడా భారత్ 3-0తో గెలుచుకుంది. తాజా సిరీస్‌లోనూ విజయమే లక్ష్యంగా టీమిండియా బరిలోకి దిగనుంది.




# టీమిండియా ఫిజియో కమలేశ్ జైన్ రాజీనామా

## మూడు నెలల నోటీసు వ్యవధి.. న్యూజిలాండ్ సిరీస్ చివరి బాధ్యత అయ్యే అవకాశం

బలగం టీవీ, హైదరాబాద్

టీమిండియా ఫిజియో కమలేశ్ జైన్ తన పదవికి రాజీనామా సమర్పించినట్లు తెలుస్తోంది. సెప్టెంబరు 13 నుంచి అఫ్గనిస్థాన్‌తో జరగనున్న మూడు టీ20ల సిరీస్ కోసం ప్రస్తుతం భారత జట్టుతో న్యూఢిల్లీలో ఉన్న జైన్.. భారత క్రికెట్ నియంత్రణ మండలికి తన రాజీనామా పత్రాలను అందించినట్లు జట్టు, బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అయితే బీసీసీఐ ఇప్పటివరకు ఆయన రాజీనామాను ఆమోదించలేదు.

2022 జూన్‌లో టీమిండియా ఫిజియోగా బాధ్యతలు చేపట్టిన జైన్ ప్రస్తుతం మూడు నెలల నోటీసు వ్యవధిలో ఉన్నట్లు సమాచారం. బీసీసీఐ నుంచి అధికారికంగా రిలీవ్ అయ్యేందుకు ఆయన ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది. నోటీసు వ్యవధి ప్రకారం చూస్తే.. నవంబరులో ప్రారంభమయ్యే న్యూజిలాండ్ పర్యటన డిసెంబరు ఆరంభంలో ముగిసే వరకు ఆయన టీమిండియాతో కొనసాగాల్సి ఉంటుంది. దీంతో ఆ సిరీస్ జైన్‌కు భారత జట్టుతో చివరి బాధ్యత కావచ్చని సమాచారం. అయితే బీసీసీఐ ముందుగానే రిలీవ్ చేస్తే అంతకుముందే ఆయన బాధ్యతల నుంచి తప్పుకోనున్నారు.

విస్తృత ప్రయాణాలే కారణం

చెన్నైకి చెందిన కమలేశ్ జైన్ గతంలో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో పనిచేశారు. రాహుల్ ద్రవిడ్ భారత జట్టు ప్రధాన కోచ్‌గా ఉన్న సమయంలో బీసీసీఐ ఆయనను టీమిండియా ఫిజియోగా నియమించింది. అంతకుముందు ఈ బాధ్యతల్లో ఉన్న నితిన్ పటేల్ బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు మారడంతో జైన్ ఆ స్థానాన్ని భర్తీ చేశారు.

భారత జట్టుతో నిరంతర ప్రయాణాలు చేయాల్సి రావడం వల్లే కమలేశ్ జైన్ తన పదవి నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. యువ కుటుంబం కారణంగా తరచూ ప్రయాణాలు చేయడం తగ్గించుకోవాలనే ఉద్దేశంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు జట్టు వర్గాలు తెలిపాయి. నాలుగున్నర ఏండ్లుగా టీమిండియాతో అనుబంధం కొనసాగించిన జైన్.. జట్టుతో పనిచేయడాన్ని ఆస్వాదించినప్పటికీ కుటుంబానికి ఎక్కువ సమయం కేటాయించాలనే ఉద్దేశంతో వైదొలగాలని భావించినట్లు తెలుస్తోంది.

వరుసగా వీడ్కోలు

టీమిండియా సహాయక సిబ్బందిలో ఇటీవల వరుసగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. చాలా కాలంగా భారత జట్టుతో ఫీల్డింగ్ కోచ్‌గా పనిచేసిన టీ.దిలీప్ ఇటీవల ఇంగ్లండ్ పర్యటన అనంతరం జట్టు నుంచి తప్పుకున్నారు. మరో సహాయ కోచ్ ర్యాన్ టెన్ డొస్కేట్ కూడా భారత జట్టును వీడి అనంతరం కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో చేరారు. ఈ నేపథ్యంలో కమలేశ్ జైన్ రాజీనామా వార్త టీమిండియా సహాయక సిబ్బందిలో మరో కీలక మార్పుగా నిలిచింది.

కమలేశ్ జైన్ రాజీనామాపై బీసీసీఐ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.




# పవర్‌ప్లేలో సిక్సర్లు కొట్టడమే నా పని

## ఆసియా కప్ ఫైనల్‌కు టీమిండియాను చేర్చిన షఫాలీ వర్మ

బలగం టీవీ, హైదరాబాద్

పవర్‌ప్లేలో సిక్సర్లు కొట్టి జట్టు స్కోరుకు వేగం అందించడమే తన బాధ్యత అని భారత ఓపెనర్ షఫాలీ వర్మ తెలిపింది. బంగ్లాదేశ్‌పై అర్ధశతకంతో రాణించి టీమిండియాను మహిళల టీ20 ఆసియా కప్ ఫైనల్‌కు చేర్చిన అనంతరం ఆమె మాట్లాడింది.

స్పిన్‌కు అనుకూలంగా, నెమ్మదైన పిచ్‌పై షఫాలీ 40 బంతుల్లో 64 పరుగులు చేసింది. ఇందులో ఏడు ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి. ఇది ఆమెకు 20వ అర్ధశతకం. షఫాలీ ఇన్నింగ్స్ కారణంగానే భారత్ 149 పరుగుల పోటీ స్కోరు సాధించింది. అనంతరం బంగ్లాదేశ్ 109/7కే పరిమితం కావడంతో భారత్ 40 పరుగుల తేడాతో విజయం సాధించింది.

"తేమ ఎక్కువగా ఉండటంతో ప్రశాంతంగా ఆడేందుకు ప్రయత్నించా. అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఇన్నింగ్స్‌ను నిర్మించాలనుకున్నా. తొలి ఆరు ఓవర్లలో వేగంగా పరుగులు చేయాలని ప్రయత్నించాం. పవర్‌ప్లేలో సిక్సర్లు కొట్టడం నా పని. ఆ బాధ్యతను ఆస్వాదిస్తున్నా" అని షఫాలీ తెలిపింది.

మ్యాచ్‌లో స్పిన్నర్లదే ఆధిపత్యమని భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పేర్కొంది. బంతిని చక్కగా తిప్పుతూ వేసిన స్పిన్నర్లకు పిచ్ నుంచి మంచి సహకారం లభించిందని తెలిపింది. రెండు జట్ల స్పిన్నర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారని, బ్యాటర్లు పరుగులు చేసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చిందని చెప్పింది.

బంగ్లాదేశ్ కెప్టెన్ నిగర్ సుల్తానా ఫీల్డింగ్‌లో అవకాశాలను చేజార్చుకోవడంతో పాటు పవర్‌ప్లేలో బ్యాటింగ్ విఫలమవడమే ఓటమికి కారణమని తెలిపింది. భారత్‌పై ఆడుతున్నామన్న ఒత్తిడి తమపై లేదని, తమ జట్టుకు ఇది బ్యాడ్ డేగా మారిందని పేర్కొంది.

# ఆసియా కప్ ఫైనల్‌కు టీమిండియా

## బంగ్లాదేశ్‌పై 40 పరుగుల తేడాతో ఘన విజయం.. షఫాలీ, దీప్తి




బలగం టీవీ, హైదరాబాద్

మహిళల ఆసియా కప్ 2026లో భారత జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. దుబాయ్ వేదికగా జరిగిన తొలి సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌పై 40 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌లో ఓపెనర్ షఫాలీ వర్మ (64) విధ్వంసక ఇన్నింగ్స్‌తో భారత జట్టుకు భారీ స్కోరు అందించగా.. ఆ తర్వాత బౌలింగ్‌లో ఆల్‌రౌండర్ దీప్తి శర్మ సత్తా చాటడంతో టీమిండియా విజయం సునాయాసమైంది. ఈ విజయంతో భారత జట్టు ఆసియా కప్ టైటిల్‌కు మరో అడుగు దూరంలో నిలిచింది.

**షఫాలీ ఎదురుదాడి**

టాస్ గెలిచిన బంగ్లాదేశ్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకోవడంతో భారత్ బ్యాటింగ్‌కు దిగింది. ఆరంభంలోనే స్మృతి మంధాన (2) వికెట్ కోల్పోవడంతో భారత జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. అయితే షఫాలీ వర్మ ఏమాత్రం వెనక్కి తగ్గకుండా బంగ్లా బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. బౌండరీలు, సిక్సర్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. కేవలం 40 బంతుల్లోనే 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 64 పరుగులు సాధించి జట్టు భారీ స్కోరుకు పునాది వేసింది.

షఫాలీకి ప్రతిక రావల్ (20) కొంతసేపు సహకరించింది. వీరిద్దరూ కీలక భాగస్వామ్యంతో భారత ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టారు. అనంతరం వరుసగా వికెట్లు పడినా.. చివర్లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (24 నాటౌట్), రిచా ఘోష్ (21), దీప్తి శర్మ (13) దూకుడుగా ఆడారు. దీంతో భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది.

**బంగ్లాపై బౌలర్ల జోరు**

150 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్‌కు భారత బౌలర్లు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఆరంభం నుంచే క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ప్రత్యర్థి బ్యాటర్లపై ఒత్తిడి పెంచారు. భారీ లక్ష్యాన్ని ఛేదించాల్సిన బంగ్లాదేశ్ బ్యాటర్లు భారత బౌలింగ్ ధాటికి పరుగులు చేయలేకపోయారు. వికెట్లు కోల్పోతూ స్కోరు వేగాన్ని పెంచడంలో విఫలమయ్యారు.

ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న దీప్తి శర్మ బంతితోనూ సత్తా చాటింది. మూడు వికెట్లు పడగొట్టి బంగ్లాదేశ్ బ్యాటింగ్ వెన్ను విరిచింది. నందని శర్మ రెండు వికెట్లు తీసి ఆమెకు చక్కటి సహకారం అందించింది. బంగ్లాదేశ్ తరఫున షోర్నా అక్తర్ 22 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. మిగతా బ్యాటర్లు పెద్దగా ప్రభావం చూపకపోవడంతో బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 109 పరుగులకే పరిమితమైంది.

**ఫైనల్లో ఎవరితో?**

బంగ్లాదేశ్‌పై ఘన విజయంతో భారత్ ఫైనల్ బెర్త్ ఖరారు చేసుకుంది. సెప్టెంబరు 11న జరిగే రెండో సెమీఫైనల్లో పాకిస్థాన్, శ్రీలంక జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌లో విజేతగా నిలిచే జట్టుతో ఆదివారం జరిగే ఫైనల్లో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సమష్టిగా రాణించిన భారత జట్టు ఇదే జోరును కొనసాగించి ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# 13 ఏండ్ల తర్వాత దులీప్ ట్రోఫీ.. ఈస్ట్‌జోన్ కైవసం

## తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో టైటిల్.. ఫైనల్ డ్రాగా ముగిసినా విజేతగా ఈస్ట్‌జోన్

బలగం టీవీ, హైదరాబాద్

దేశవాళీ క్రికెట్‌లో ప్రతిష్ఠాత్మక దులీప్ ట్రోఫీని ఈస్ట్‌జోన్ 13 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత సొంతం చేసుకుంది. సౌత్‌జోన్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్ గురువారం డ్రాగా ముగిసినప్పటికీ.. తొలి ఇన్నింగ్స్‌లో సాధించిన భారీ ఆధిక్యం కారణంగా ఈస్ట్‌జోన్ విజేతగా నిలిచింది. 2012-13 సీజన్ తర్వాత ఆ జట్టు దులీప్ ట్రోఫీని గెలుచుకోవడం ఇదే తొలిసారి.

తొలి ఇన్నింగ్స్‌లో 372 పరుగుల ఆధిక్యం సాధించిన ఈస్ట్‌జోన్.. ఐదో రోజు ఆట ప్రారంభానికి ముందే టైటిల్ దాదాపు ఖరారు చేసుకుంది. ఓవర్‌నైట్ స్కోరు 212/5తో చివరి రోజు బ్యాటింగ్‌కు దిగిన ఈస్ట్‌జోన్ రెండో ఇన్నింగ్స్‌ను 388/7 వద్ద డిక్లేర్ చేసింది. దీంతో ప్రత్యర్థిపై ఓవరాల్‌గా 760 పరుగుల ఆధిక్యం సాధించింది.

ఖురేషి శతకం

ఐదో రోజు ఈస్ట్‌జోన్ లోయర్ ఆర్డర్ బ్యాటర్లు కీలకంగా రాణించారు. ఖురేషి అజేయ శతకంతో ఆకట్టుకున్నాడు. 116 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అనుకుల్ రాయ్ 64 పరుగులు చేసి జట్టు ఆధిక్యాన్ని మరింత పెంచాడు. లంచ్ విరామం తర్వాత సుమారు 20 ఓవర్లు బ్యాటింగ్ చేసిన ఈస్ట్‌జోన్.. అనుకుల్ రాయ్ వికెట్ పడిన అనంతరం ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది.



ఈ భారీ ఆధిక్యాన్ని అధిగమించి మ్యాచ్‌ను గెలవడం సౌత్‌జోన్‌కు సాధ్యం కాదని స్పష్టమవడంతో ఆ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు దిగలేదు. దీంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో ఈస్ట్‌జోన్ దులీప్ ట్రోఫీని దక్కించుకుంది.

ఫైనల్లో అద్భుతంగా రాణించిన ఇషాన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. సౌత్‌జోన్ సారథి తిలక్ వర్మ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా ఎంపికయ్యాడు. 13 ఏండ్ల తర్వాత దులీప్ ట్రోఫీని మళ్లీ కైవసం చేసుకున్న ఈస్ట్‌జోన్ దేశవాళీ క్రికెట్‌లో మరోసారి తన ఆధిపత్యాన్ని చాటింది.

# కెనడా సూపర్ 60లో యువరాజ్ సింగ్ జహీర్‌ఖాన్



బలగం టీవీ, హైదరాబాద్

మాజీ భారత ఫాస్ట్‌బౌలర్ జహీర్‌ఖాన్ కెనడా సూపర్ 60లో పాల్గొంటున్న వాంకోవర్ యాంకర్స్ పురుషుల, మహిళల జట్ల సహ యజమానిగా చేరాడు. దీంతో మాజీ సహచరుడు యువరాజ్ సింగ్‌తో మరోసారి కలిసి పనిచేయనున్నాడు.

నాగేంద్ర 'నాగా' సిద్ధౌతమ్, స్టాక్‌హోమ్‌కు చెందిన యాంకర్ స్పోర్ట్స్ ఏబీతో కలిసి జహీర్ యజమాన్య బృందంలో భాగమయ్యాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో తన అనుభవాన్ని ఈ కొత్త లీగ్‌కు అందించనున్నాడు. భారత్ 2011 ప్రపంచకప్ గెలిచిన జట్టులో జహీర్, యువరాజ్ కలిసి కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.

వాంకోవర్‌లోని బీసీ ప్లేస్‌లో యాంకర్స్ తమ సొంత మ్యాచ్‌లు ఆడనుంది. ''కెనడా సూపర్ 60 ప్రపంచంలోని ప్రముఖ మైదానాల్లో ఒకటైన బీసీ ప్లేస్‌లో నిర్వహిస్తున్న అద్భుతమైన లీగ్. యువరాజ్ కూడా యజమాన్య బృందంలో ఉండటం లీగ్ దిశపై నాకు పూర్తి విశ్వాసాన్ని కలిగిస్తోంది. క్రికెట్ అభివృద్ధి ఇక ప్రపంచవ్యాప్తంగా జరగాలి. అసోసియేట్ దేశాల ఆటగాళ్లు, మహిళా క్రికెటర్లకు అవకాశాలు కల్పించే నాణ్యమైన లీగ్‌లకు మాజీ ఆటగాళ్లుగా మద్దతు ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంది'' అని జహీర్‌ఖాన్ పేర్కొన్నాడు.

జహీర్ చేరికపై యువరాజ్ సింగ్ స్పందిస్తూ.. ''జహీర్, నేను కెరీర్‌లో ఎన్నో గొప్ప సందర్భాలను కలిసి పంచుకున్నాం. ఇప్పుడు ఈ కొత్త అధ్యాయంలో మరోసారి కలిసి పనిచేయడం ప్రత్యేకంగా అనిపిస్తోంది'' అని తెలిపాడు.

కెనడా సూపర్ 60 రెండో సీజన్ సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 4 వరకు వాంకోవర్‌లోని బీసీ ప్లేస్‌లో జరగనుంది. ఆరు ఫ్రాంచైజీలు, 24 మ్యాచ్‌లతో పాటు పురుషుల, మహిళల పోటీలు నిర్వహించనున్నారు.

# బీబీఎల్ ఆఫర్‌ను తిరస్కరించిన శాంట్నర్

## భారత్, ఆస్ట్రేలియా సిరీస్‌లకే ప్రాధాన్యం

బలగం టీవీ, హైదరాబాద్

న్యూజిలాండ్ పరిమిత ఓవర్ల జట్టు కెప్టెన్ మిచెల్ శాంట్నర్ బిగ్‌బాష్ లీగ్ ఆఫర్‌ను తిరస్కరించాడు. భారత్, ఆస్ట్రేలియాతో జరగనున్న కీలక అంతర్జాతీయ సిరీస్‌లకు అందుబాటులో ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు.

శాంట్నర్‌ను అడిలైడ్ స్ట్రైకర్స్ జట్టు సంప్రదించింది. అయితే న్యూజిలాండ్ అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్‌కే ప్రాధాన్యం ఇవ్వాలని భావించి ఆ ఒప్పందాన్ని స్వీకరించలేదు. ''ముందున్న సీజన్‌ను చూస్తే భారత్‌తో స్వదేశంలో వన్డేలు, టెస్టులు, ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటన ఉన్నాయి. ఇంతకంటే పెద్ద సిరీస్‌లు కొన్ని మాత్రమే ఉంటాయి. అందులో నేను భాగంగా ఉండాలనుకుంటున్నా'' అని శాంట్నర్ తెలిపాడు.

బీబీఎల్ నుంచి వచ్చిన ఆఫర్ ఆకర్షణీయంగానే ఉందని, తాను ఆలోచించినప్పటికీ జాతీయ జట్టుతో ముందున్న బాధ్యతలే ముఖ్యమని చెప్పాడు. అన్ని టెస్టుల్లో ఆడకపోయినా జట్టులో తనకు ఓ పాత్ర ఉంటుందని భావిస్తున్నట్లు పేర్కొన్నాడు.

అక్టోబర్ 22 నుంచి డిసెంబర్ 1 వరకు న్యూజిలాండ్‌లో భారత్ పూర్తి స్థాయి సిరీస్ ఆడనుంది. ఇందులో రెండు టెస్టులు ఉన్నాయి. అనంతరం న్యూజిలాండ్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లి నాలుగు టెస్టుల సిరీస్‌లో పాల్గొంటుంది.

కెప్టెన్సీ వదులుకునే ఉద్దేశం లేదు

న్యూజిలాండ్ జట్టు కెప్టెన్సీని కొనసాగించాలనే పట్టుదలతో ఉన్నట్లు శాంట్నర్ స్పష్టం చేశాడు. కేంద్ర కాంట్రాక్ట్ లేకుండా కెప్టెన్సీ కొనసాగించడం తనకు సరిగ్గా అనిపించదని, అందుకే బీబీఎల్ ఆఫర్‌ను తీసుకోలేదని తెలిపాడు.

న్యూజిలాండ్ కేంద్ర కాంట్రాక్టు పొందిన ఆటగాళ్లు జనవరిలో జరిగే సూపర్ స్మాష్‌కు అందుబాటులో ఉండాల్సి ఉంటుంది. అదే సమయంలో బీబీఎల్, దక్షిణాఫ్రికా టీ20 లీగ్ కూడా జరుగుతాయి. దీంతో పలువురు న్యూజిలాండ్ ఆటగాళ్లు విదేశీ లీగ్‌ల్లో ఆడేందుకు వీలుగా సాధారణ ఒప్పందాలను ఎంచుకుంటున్నారు.

విదేశీ ఫ్రాంచైజీ లీగ్‌లలో లభించే భారీ ఆదాయంతో పోలిస్తే అంతర్జాతీయ క్రికెట్‌లో ఆర్థిక ప్రయోజనాలు తక్కువగా ఉన్నాయని శాంట్నర్ అంగీకరించాడు. అయినప్పటికీ న్యూజిలాండ్ క్రికెట్‌తోనే కొనసాగాలని, ముందున్న సిరీస్‌లలో భాగం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు.

# బౌలింగ్ వైఫల్యమే మా పతనానికి కారణం

## ఈస్ట్ జోన్ బ్యాటర్లను అడ్డుకోలేకపోయాం: తిలక్ వర్మ

బలగం టీవీ, హైదరాబాద్



బౌలింగ్ వైఫల్యమే తమ పతనాన్ని శాసించిందని సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ వర్మ తెలిపాడు. తమ బౌలర్లు విఫలమవడంతో ఈస్ట్ జోన్ 700కుపైగా పరుగులు చేయగలిగిందని, ఆ భారీ స్కోరును ఛేదించడం తమకు కష్టంగా మారిందని పేర్కొన్నాడు.

దులీప్ ట్రోఫీ-2026 ఫైనల్‌లో సౌత్ జోన్‌తో మ్యాచ్ డ్రాగా ముగిసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించిన ఇషాన్ కిషన్ సారథ్యంలోని ఈస్ట్ జోన్‌ను విజేతగా ప్రకటించారు. దీంతో 13 ఏళ్ల తర్వాత ఈస్ట్ జోన్ దులీప్ ట్రోఫీని సొంతం చేసుకుంది.

''ఈ మ్యాచ్ ఫలితం మాకు చాలా నిరాశ కలిగించింది. తొలి రోజు మేం బాగానే ఆడాం. కానీ ఈస్ట్ జోన్ 700 పరుగులు చేశాక ఆ స్కోరును ఛేదించడం కష్టంగా మారింది. వాళ్ల బ్యాటర్లను మెచ్చుకోవాల్సిందే. నిజం చెప్పాలంటే మేం అంత బాగా బౌలింగ్ చేయలేదు. మూడు రోజుల పాటు బ్యాటింగ్ చేయాలనుకున్నాం. 700 పరుగులు చేసేందుకు మా శక్తిమేర ప్రయత్నించాం. కానీ ఈస్ట్ జోన్ అద్భుతంగా బౌలింగ్ చేసింది. ఈ విజయానికి పూర్తి క్రెడిట్ వారికే దక్కుతుంది. వాళ్లు మమ్మల్ని పూర్తిగా ఓడించారు'' అని తిలక్ వర్మ తెలిపాడు.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఈస్ట్ జోన్ 708 పరుగుల భారీ స్కోరు సాధించింది. కెప్టెన్ ఇషాన్ కిషన్ 270 పరుగులతో డబుల్ సెంచరీ చేయగా, కుమార్ కుశాగ్ర 101 పరుగులతో శతకం సాధించాడు. అనంతరం సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 368 పరుగులకే పరిమితమైంది. తిలక్ వర్మ 99 పరుగులతో తృటిలో శతకాన్ని చేజార్చుకోగా, దేవదత్ పడిక్కల్ 62 పరుగులు చేశాడు.

తొలి ఇన్నింగ్స్‌లో 340 పరుగులకుపైగా ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఈస్ట్ జోన్ 388/7 వద్ద డిక్లేర్ చేసింది. ఖురైషి 116 పరుగులతో అజేయంగా నిలవగా, ఇషాన్ కిషన్ 80, శిఖర్ మోహన్ 52 పరుగులు చేశారు. దీంతో సౌత్ జోన్ ముందు 761 పరుగుల భారీ లక్ష్యం నిలిచింది. మ్యాచ్‌లో ఫలితం సాధించే అవకాశం లేకపోవడంతో ఇరు జట్ల కెప్టెన్లు డ్రాకు అంగీకరించారు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కారణంగా ఈస్ట్ జోన్ విజేతగా నిలిచింది.

# CINEMA

## నాగ చైతన్య 'వృషకర్మ' మూవీ రిలీజ్ డేట్ ఫిక్స్..




అక్కినేని నాగ చైతన్య హీరోగా నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'వృషకర్మ' రిలీజ్ డేట్ వచ్చేసింది. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది డిసెంబర్ 4 విడుదల కానుంది. ఈ మేరకు చిత్ర యూనిట్ అధికారిక ప్రకటన చేసింది. ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది. తండేల్ వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత నాగ చైతన్య, విరూపాక్ష లాంటి కల్ట్ హారర్ సినిమా తర్వాత దర్శకుడు కార్తిక్ దండు కాంబినేషన్ లో రాబోతున్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో ఈ మూవీపై భారీగానే అంచనాలు ఉన్నాయి. ఈ మూవీలో సక్సెస్ ఫుల్ హీరోయిన్ మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తోంది. వృషకర్మ మూవీ నుంచి గతంలో రిలీజ్ అయిన గ్లింప్స్ సినిమాపై ఆసక్తిని పెంచిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పటివరకూ నాగచైతన్య యూత్ ఫుల్ రొమాంటిక్ సినిమాల్లోనే ఎక్కువగా కనిపించారు. ఇప్పుడు కొత్తగా హారర్ మైథలజికల్ డ్రామాలో చైతు నటించడం ఇదే మొదటిసారి కావడంతో అక్కినేని ఫ్యాన్స్ ఫుల్ జోష్ లో ఉన్నారు. అటు కార్తిక్ దండు విరూపాక్షతో తొలి సినిమాతోనే తానేంటో నిరూపించుకున్నారు. ఈ మూవీలో సుప్రీమ్ హీరో సాయిధరమ్ నటించారు. 2023 ఏప్రిల్ లో వచ్చిన ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయింది. ఇప్పుడు ఈ మూవీతో మరో భారీ హిట్ తన ఖాతాలో వేసుకునేందుకు కార్తిక్ దండు రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మూవీ డిసెంబర్ 4 న రిలీజ్ కానున్న నేపథ్యంలో ఈ ఏడాది డిసెంబర్ ఫైట్ గట్టిగానే ఉండబోతుంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఫౌజీ మూవీ డిసెంబర్ 3 న రిలీజ్ కానున్నట్లు ఇప్పటికే ఆ చిత్ర నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ అధికారికంగా ప్రకటించింది. అంటే ప్రభాస్ సినిమాకు ఒక్కరోజు గ్యాప్ లో నాగ చైతన్య వృషకర్మ మూవీ రిలీజ్ కానుంది. ఇక కింగ్ నాగార్జున 100 వ సినిమా కింగ్ 100 డిసెంబర్ 24 న రిలీజ్ కానుంది. అలాగే నందమూరి బాలకృష్ణ దాదా మూవీ కూడా డిసెంబర్ 24న థియేటర్లలోకి రానుంది. దాంతో సంక్రాంతి ఫెస్టివల్ కు ముందే టాలీవుడ్ లో డిసెంబర్ ఫైట్ ఆసక్తికరంగా మారింది.

## పీరియాడిక్ ట్రీట్‌కు సిద్ధం



'ది ప్యారడైజ్' చిత్రం నుంచి ఇటీవల విడుదలైన తెలంగాణ పాపులర్ జానపద గీతం 'ఏష నాగుల కట్టమీద' మ్యూజిక్ ఛార్ట్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న విషయం తెలిసిందే. సోషల్‌మీడియా ఫ్లాట్‌ఫామ్స్‌లో ఈ పాట సంచలనం సృష్టిస్తున్నది. ఈ నేపథ్యంలో సినిమాపై మరింతగా అంచనాలు పెరిగాయి. నాని కథానాయకుడిగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా ఈ నెల 24న ప్రేక్షకుల ముందుకురాబోతున్నది. షూటింగ్ మొత్తం పూర్తి చేశామని, ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాల్ని వేగవంతం చేశామని మేకర్స్ తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో నాని పొడవాటి జడలు, గడ్డంతో చేతిలో తుపాకీ పట్టుకొని రగ్గడ్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన ఈ సినిమాలో జడల్ అనే పాత్రలో కనిపించబోతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఓవర్‌సీస్ బుకింగ్‌కు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాను పాన్ ఇండియా రేంజ్‌లో భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నామని మేకర్స్ పేర్కొన్నారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతాన్నందిస్తున్నారు.

## సర్దార్ 2 మూవీ రివ్యూ.. సిల్లీ సీక్వెల్ బ్రో మ్యాక్స్!



స్టార్ హీరో కార్తీ, విలక్షణ దర్శకుడు పీఎస్ మిత్రన్ కాంబినేషన్లో తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'సర్దార్' ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఆ సినిమాకు సీక్వెల్‌గా తెరకెక్కిన 'సర్దార్ 2' గురువారం(సెప్టెంబర్ 10) ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. కార్తీ మరోసారి డబుల్ రోల్‌లో కనిపించగా.. ఎస్‌జే సూర్య ప్రతినాయకుడిగా కీలక పాత్ర పోషించగా.. మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటించారు. తొలి భాగంలో నీటి సంక్షోభం వంటి సామాజిక అంశాలను స్టోరీలో చూపించిన పీఎస్ మిత్రన్.. ఈ సారి ఏ అంశాన్ని తీసుకున్నారు.. సర్దార్ మరోసారి ఆకట్టుకున్నాడా అనేది ఈ రివ్యూలో తెలుసుకుందాం. సర్దార్ మరణించాడని భావించి అతని కొడుకు విజయ్(కార్తీ) తన విధులపై దృష్టి సారిస్తాడు. 'రా' ఏజెంట్ గా పనిచేస్తున్న విజయ్ క్రమశిక్షణా చర్యల కారణంగా ఓ సాధారణ విభాగంలో పనిష్మెంట్ పోస్టింగ్ లో ఉంటాడు. తన కెపాసిటీ నిరూపించుకుని మళ్లీ ప్రధాన విభాగంలోకి వెళ్లాలని భావిస్తున్న సమయంలో ఓ ఏజెంట్ ను కనిపెట్టే క్రమంలో మళ్లీ డిసిప్లినరీ కమిటీని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆ సమయంలోనే అంతర్జాతీయ స్థాయిలో ప్రమాదకరమైన 'మిషన్ డోకు' అనే కుట్ర గురించి తెలుస్తుంది. బ్లాక్ డాగర్ అని పిలువబడే సూర్య అండ్ గ్యాంగ్ ఈ మిషన్ ను అమలు చేయడానికి రంగంలోకి దిగినట్లు గుర్తించిన విజయ్.. వారి అడ్డుకునేందుకు సిద్ధమవుతాడు. ఈ ప్రక్రియలోనే తన తండ్రి సర్దార్ కు సంబంధించిన కొన్ని సంచలనాత్మక నిజాలు బయటపడతాయి. అసలు ఈ బ్లాక్ డాగర్ ఎవరు? రా ఏజెంట్లను ఎందుకు టార్గెట్ చేశాడు? విజయ్ ఈ మిషన్ ను ఎలా ఛేదించాడనే విషయం తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే. డైరెక్టర్ పీఎస్ మిత్రన్ మొదటి భాగంలో ప్లాస్టిక్ బాటిళ్ల వల్ల కలిగే ప్రమాదాలను కోర్ పాయింట్ గా చూపిస్తే.. ఈ సీక్వెల్లో కృత్రిమ మాంసాహార ఉత్పత్తులు, మానవ శరీరానికి అతిగా మందులు, యాంటీబయోటిక్స్ అలవాటు చేయడం వల్ల వచ్చే ముప్పును ప్రధానాంశంగా ఎంచుకున్నారు. ఈ సామాజిక సందేశం కలిగిన స్పై కాన్సెప్ట్ నిజంగానే చాలా అద్భుతంగా ఉంది. ఫస్టాఫ్ ప్రారంభంలో కొంత కన్ఫ్యూజన్ అనిపించినా, మిషన్ ఏంటి, పాత్రల నేపథ్యం ఏమిటనేది ఎస్టాబ్లిష్ చేస్తూ కథను ఆసక్తికరంగా నడిపించారు. ఇంటర్వెల్ బ్లాక్ సెకండాఫ్ పై భారీ అంచనాలను పెంచుతుంది. అయితే సెకండాఫ్‌లో స్క్రీన్ ప్లే కొంత నెమ్మదిస్తుంది. స్టోరీలో రొటీన్ ఫార్ములా సీన్లు, ప్రీ-క్లైమాక్స్, క్లైమాక్స్ డ్రామా ప్రేక్షకుడికి ముందే ఊహించగలిగేలా ఉండటం కాస్త నిరాశపరుస్తుంది. ఫస్టాఫ్ లో వర్కవుట్ అయిన ఎమోషన్స్ ను సెకండాఫ్ ముగింపు వరకు సరిగ్గా క్యారీ చేయడంలో డైరెక్టర్ తడబడ్డాడు. యాంటీబయోటిక్ మెకానిజమ్స్ గురించి చెప్పిన విధానం బాగున్నప్పటికీ.. డ్రామా ఎంగేజింగ్‌గా లేకపోవడంతో ప్రేక్షకుడు కథతో పూర్తిగా మమేకం కావడం కాస్త కష్టమవుతుంది. కార్తీ మరోసారి తండ్రీకొడుకులుగా డబుల్ రోల్ లో తన మార్క్ నటనను కనబరిచారు. అయితే ఓల్డ్ సర్దార్ మేకప్ విషయంలో మరికొంత జాగ్రత్త వహించి ఉంటే బాగుండేది. ఆషికా రంగనాథ్ యాక్షన్ సీన్లలో మెరవగా.. మాళవికా మోహనన్ తన సాధారణ గ్లామర్ పాత్రలకు భిన్నంగా ఆకట్టుకుంది. విలన్ గా ఎస్జే సూర్య నటన కొన్ని సీన్లలో ఓవర్ ది టాప్‌గా, లౌడ్ గా అనిపించినా తన నటనతో అలరించారు. ఆశిష్ విద్యార్థి, నాజర్ తన అనుభవంతో పాత్రలకు న్యాయం చేశారు. సాంకేతిక వర్గం సామ్ సీఎస్ అందించిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. పాటలు పెద్దగా గుర్తుండకపోయినా, యాక్షన్ సన్నివేశాల్లో రీ-రికార్డింగ్ ఎఫెక్టివ్ గా ఉంది. సినిమాటోగ్రఫీ విజువల్స్ ను గ్రాండ్ గా ప్రెజెంట్ చేసింది. అయితే కొన్ని యాక్షన్ సీన్లు, విమాన స్టంట్స్ లాజిక్ కు దూరంగా, కాస్త అతిగా అనిపిస్తాయి. దాదాపు 3 గంటల నిడివి సినిమాకు మైనస్ గా మారింది. ఎడిటింగ్ టేబుల్ పై ఇంకాస్త కత్తెర వేసి ఉంటే సినిమా వేగం పెరిగేది. మొత్తానికి ఎలాంటి థ్రిల్స్ లేని స్టోరీ, లాజిక్ లేని సీన్లు, సుదీర్ఘమైన రన్ టైమ్‌తో వచ్చిన 'సర్దార్ 2' ఓ విఫల సీక్వెల్‌గా మిగిలిపోయింది.

## అలా కనిపించడమే నా లక్ష్యం



కేవలం అందంతో మాత్రమే కాకుండా నటనతో ప్రేక్షకుల మనసుల్ని గెలవాలన్నదే తన లక్ష్యం అంటున్నది కన్నడభామ ఆషికా రంగనాథ్. ఈ గురువారం 'సర్దార్ 2' సినిమా ద్వారా పాన్ ఇండియా ప్రేక్షకులను పలకరించింది ఈ అందాలభామ. పాత్రల ఎంపిక గురించి ఆషికా మాట్లాడుతూ 'సినీరంగంలోకి ప్రవేశించిన రెండుమూడేళ్లకే తెలుగులో అవకాశాలు వచ్చాయి. ఆ టైమ్‌లో ఎలాంటి పాత్రలను ఎంచుకోవాలో కూడా నాకు తెలియదు. వచ్చిన ప్రతి సినిమాకూ ఓకే చెప్పాను. ఇప్పుడు నాలో పరిపక్వత వచ్చింది. స్టార్ హీరోల పక్కన మెరవడం కంటే, ప్రాధాన్యత ఉన్న పాత్రల్లో నటించడానికే ఆసక్తిగా ఉన్నా. కథ విన్నప్పుడు అందులో నా పాత్ర, ప్రేక్షకులపై దాని ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సినిమాలకు ఓకే చెబుతున్నాను. నటించిన ప్రతి సినిమాలోనూ కొత్తగా కనిపించడమే నా లక్ష్యం' అంటూ చెప్పుకొచ్చింది అషికా రంగనాథ్.



## తారా సుతారియాకు మంచి మార్కులే

ఆత్మరక్షణలో భాగంగా.. 'టాక్సిక్' సినిమా ఫలితం ఎలావున్నా.. ఆ సినిమాలోని కథానాయికల్లో ఒకరైన తారా సుతారియాకు మాత్రం యువత నుంచి మంచి మార్కులే పడ్డాయి. ప్రస్తుతం తార సుతారియా బాలీవుడ్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకెళ్తే.. ముంబైలో భారీగా వర్షం కురుస్తుండగా, త్వరగా కారులోకి వెళ్లేందుకు తారా ప్రయత్నిస్తున్న తరుణంలో ఓ ఫొటోగ్రాఫర్ ఆమెకు అతి చేరువగా వచ్చి ఫొటో తీయబోయాడట.'టాక్సిక్' సినిమా ఫలితం ఎలావున్నా.. ఆ సినిమాలోని కథానాయికల్లో ఒకరైన తారా సుతారియాకు మాత్రం యువత నుంచి మంచి మార్కులే పడ్డాయి. ప్రస్తుతం తార సుతారియా బాలీవుడ్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకెళ్తే.. ముంబైలో భారీగా వర్షం కురుస్తుండగా, త్వరగా కారులోకి వెళ్లేందుకు తారా ప్రయత్నిస్తున్న తరుణంలో ఓ ఫొటోగ్రాఫర్ ఆమెకు అతి చేరువగా వచ్చి ఫొటో తీయబోయాడట.దాంతో ముందు షాక్‌కి గురై, ఆ తర్వాత తేరుకున్న తారా.. అతన్నీ, అతని కెమెరాను కూడా దూరంగా నెట్టేవేసే ప్రయత్నం చేసింది. ఆ వీడియో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు తెర లేపింది. సెలబ్రిటీల వ్యక్తిగత స్వేచ్ఛ -- ప్రైవసీకి సంబంధించిన పరిమితులపై పలువు తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా వ్యక్తపరిచారు. దీనిపై తారా సుతారియా మాట్లాడుతూ 'నన్ను సపోర్ట్ చేసిన వారందరికీ థాంక్స్. ఇది ఆత్మరక్షణలో భాగంగా చేసిన పని. ప్రతి దానికీ ఓ పరిధి ఉంటుంది. దీన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి' అంటూ స్పందించింది తారా సుతారియా.

## ఈసారి ప్రభాస్ బర్త్ డేకి 'స్పిరిట్' స్పెషల్ బ్లాస్ట్!?

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ఇప్పుడు చేస్తున్న భారీ సినిమాల్లో సెన్సేషనల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్లో చేస్తున్న పక్కా మాస్ యాక్షన్ డ్రామా స్పిరిట్ కూడా ఒకటి. భారీ అంచనాలు ఉన్న ఈ సినిమా షూట్ ఇంకా చాలానే బాకీ ఉంది. అయితే ఈ సినిమా షూట్ మళ్లీ పునఃప్రారంభం కానుంది. ఇక లేటెస్ట్ గా ప్రభాస్ బర్త్ డే బ్లాస్ట్ గా సాలిడ్ ట్రీట్ ని ఈసారి సందీప్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది.గతంలో వచ్చినట్టు కేవలం ఆడియో గ్లింప్స్ బ్యాడ్ హాబిట్ లా కాకుండా ఈసారి. నేరుగా ప్రభాస్ పైనే ఓ ఇంట్రెస్టింగ్ యాక్షన్ గ్లింప్స్ తో పరిచయం చేయనున్నట్టు తెలుస్తోంది. సో మిగతా సినిమాలు సంగతి అటుంచితే స్పిరిట్ నుంచి మాత్రం క్రేజీ ట్రీట్ రావడం గ్యారెంటీ అని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి హర్ష వర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తుండగా రీసెంట్ హిట్ రోమాంచకం నిర్మాణ సంస్థ భద్రకాళి పిక్చర్స్ నిర్మాణం వహిస్తున్నారు.

